



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 50 | మంగళవారం 15 జూలై 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## 9 రాష్ట్రాలకు సిజెలు నియామకం

### - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి (సిజె)గా అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు సిజెగా సేవలందిస్తోన్న జస్టిస్ అపరేష్ కుమార్ బదిలీపై తెలంగాణ హైకోర్టుకు రానున్నారు. ఈ మేరకు సోమవారం దేశంలోని 5 రాష్ట్రాలకు సిజెల నియామకం, నాలుగు రాష్ట్రాలకు సిజెల బదిలీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. తాజాగా మొత్తం 9 రాష్ట్రాలకు సిజెల నియామకం/బదిలీలకు సంబంధించి సుప్రీంకోర్టు కొలిజీయం సిఫార్సులను రాజ్యాంగం కల్పించిన



అధికారాలతో రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రాం మేఘావాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. సిజెల నియామకాలకు - మిగతా 2లో..

## జిఎం విత్తనాలు తీసుకోవాల్సిందే

- భారత్‌పై ట్రంప్ తీవ్ర ఒత్తిడి
- టారిఫ్ చర్చల్లో ఇదే ప్రధాన డిమాండ్
- తలొగ్గితే తీవ్ర నష్టమంటున్న నిపుణులు
- ఇప్పటికే సానుకూలంగా స్పందించిందంటూ వార్తలు
- అదే జరిగితే రైతుల మెడపై కత్తి పెట్టడమే
- నేటి నుంచి సంప్రదింపులు ప్రారంభం

2లో



## భూమి పైకి శుభాంశు శుక్లా సహా వ్యోమగాములు తిరుగు ప్రయాణం

- గత నెల 25న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన వ్యోమగాములు
- డ్రాగన్ వ్యోమనౌకలో తమ తమ స్థానాల్లో కూర్చున్న నలుగురు....
- తిరిగి వచ్చాక వారం రోజుల పాటు క్వారంటైన్‌కు....



2లో

## నాణ్యమైన మద్యమే అమ్మండి

- సమీక్షలో చంద్రబాబు ఆదేశం
- నూతన పాలసీతో ఆదాయం పెరిగిందని వెల్లడి
- పర్యాటకం కోసం మైక్రో బ్రూవరీలకు అనుమతి

అమరావతి - సూర్య వాస్తవం:


రాష్ట్రంలో నాణ్యమైన మద్యమే అమ్మాలని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎక్సైజ్ శాఖపై సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నూతన మద్యం పాలసీతో రాష్ట్ర ఆదాయం పెరిగిందని చెప్పారు. గతంలో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ఆదాయాన్ని ప్రస్తుతం రికవరీ చేయగలిగామన్నారు. ప్రజారోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీలేదన్నారు. గతంలో అనామక మద్యం బ్రాండ్లు విచ్చలవిడిగా అమ్మారని, నూతన పాలసీ అమలుతో ఆ విక్రయాలు పూర్తిగా తగ్గాయని ఈ సందర్భం గా అధికారులు సిఎంకు వివరిం చారు. గతంలో మార్కెట్‌లో 68 శాతం మేర అనామక బ్రాండ్లకు చెందిన మద్యమే అందుబాటులో ఉండేదని వారు చెప్పారు. గతంతో పోలిస్తే రూ.10 నుంచి 100 వరకూ ధరలు తగ్గినట్లు సిఎం దృష్టికి తీసుకువెళ్లారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో టాప్ 30 బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. పర్మిట్ రూమ్‌లు లేకపోవడం వల్ల ఎక్కడపడితే అక్కడ మద్యం తాగుతున్నారని, దీని వల్ల ఇది సమస్యలకు కారణమవుతుందని అధికారులు వివరించారు. పర్మిట్ రూములకు అనుమతి ఇచ్చి అక్కడి వరకే అనుమతి ఇస్తే ఫలితముంటుందని తెలిపారు. అనంతరం సిఎం మాట్లాడుతూ పేదల జేబులు కొల్లగొట్టేలా ప్రభుత్వం



వ్యవహరించకూడని అన్నారు. ఆ ఉద్దేశంతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం ధరలు తగ్గించినట్లు చెప్పారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోనూ మైక్రో బ్రూవరీలను అనుమతించాలని ఆదేశాలు ఇచ్చాచు. ఎక్సైజ్ శాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. డిస్టలరీల నుంచి బేవరేజెస్ కార్పొరేషన్, దుకాణాల వరకూ వాహనాల కదలికలపై రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిపిఎస్ పరికరాలతో మానిటర్ చేయాలన్నారు. ఆన్‌లైన్ నగదు లావాదేవీలను ప్రోత్సహించాలని, డిజిటల్ పేమెంట్ల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని పేర్కొన్నారు. డేటా అనలటిక్స్‌తో ఎప్పటికప్పుడు దుకాణాల్లోని స్టాక్స్‌పై అంచనాకు రావాలని పేరొర్కన్నారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు...

- రాష్ట్రపతి భవన్ ప్రకటన
- రెండు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం
- ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



2లో

## వంద రోజుల చాలెంజ్!

- మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు చర్యలు
- మంగళగిరిలో చెత్త తరలింపు
- రోడ్లపై గుంతలు పూడ్చేందుకు ఆధునాతన వాహనాలు
- ఉండవల్లి నివాసంలో వాహనాలను లాంఛనంగా మంత్రి ప్రారంభించిన లోకేశ్

అమరావతి- సూర్య వాస్తవం



అధికారులు చాలెంజ్‌గా తీసుకుని వంద రోజుల్లో గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. స్వచ్ఛతలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దేలా సుమారు రూ. 4.4 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషీన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారులపై - మిగతా 2లో..

## రేపు రండి.. చర్చిద్దాం

### - తెలుగు రాష్ట్రాల సిఎంలకు జలశక్తి మంత్రిత్వశాఖ లేఖ

అమరావతి - సూర్య వాస్తవం :



నదీ జలాల వివాదాలపై చర్చించేందుకు 16వ తేదీన (బుధవారం) ఢిల్లీకి రావాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించింది. ఈ మేరకు జలశక్తిశాఖ జాయింట్ - మిగతా 2లో..

## పోర్టుల రంగంలో పిపిపి

### - 2047 నాటికి పది వేల మిలియన్ టన్నుల కార్గో

### - బిమ్స్‌టెక్ పోర్ట్స్‌కాన్‌క్లేవ్‌లో కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్

గ్రేటర్ విశాఖ - సూర్య వాస్తవం




దేశంలోని మేజర్ పోర్టుల్లో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంతో భవిష్యత్తులో అనేక సంస్కరణలను పోర్టుల రంగంలో తీసుకురానున్నామని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# 9 రాష్ట్రాలకు సిజెలు నియామకం

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జస్టిస్ మనింద్ర మోహన్ శ్రీవాస్తవను రాజస్థాన్ నుంచి మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను త్రిపుర నుంచి తెలంగాణ హైకోర్టుకు, జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావును ఝూర?ండ్ నుంచి త్రిపుర, జస్టిస్ కెఆర్ శ్రీరామ్‌ను మద్రాస్ నుంచి రాజస్థాన్‌కు బదిలీ అయ్యారు. అలాగే మధ్యప్రదేశ్ యాక్టింగ్ సిజెగా ఉన్న జస్టిస్ సంజీవ్ సచ్ దేవ్ ఆ రాష్ట్రానికి సిజెగా, ఢిల్లీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ విభు బక్రూను కర్ణాటక సిజెగా, పాట్నా హైకోర్టు యాక్టింగ్ సిజె జస్టిస్ అశుతోష్ కుమార్‌ను గౌహతి సిజెగా, పాట్నా జడ్జ్ జస్టిస్ విపుల్ మనుభారు పంటోలిని పాట్నా సిజెగా, హిమాచల్‌ప్రదేశ్ జడ్జ్ జస్టిస్ టిఎస్ చౌహాన్‌ను ఝూర?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# భూమి పైకి శుభాంశు శుక్లా సహా వ్యోమగాములు తిరుగు ప్రయాణం

- గత నెల 25న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన వ్యోమగాములు
- డ్రాగన్ వ్యోమనౌకలో తమ తమ స్థానాల్లో కూర్చున్న నలుగురు....
- తిరిగి వచ్చాక వారం రోజుల పాటు క్వారంటైన్‌కు....

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా వారు గత నెల 25న నింగిలోకి దూసుకెళ్లిన విషయం విదితమే. అంతరిక్ష కేంద్రం నుంచి భూమికి వచ్చేందుకు వీలుగా శుభాంశు బృందం డ్రాగన్ వ్యోమనౌకలోకి చేరుకుంది. నలుగురు వ్యోమగాములు తమ తమ స్థానాల్లో కూర్చున్నారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం గం. 4.35 నిమిషాలకు వ్యోమనౌక అంతరిక్ష కేంద్రంతో విడిపోనుంది. అనంతరం భూవాతావరణంలోకి ప్రవేశిస్తుంది. వ్యోమనౌక దాదాపు 21 గంటల పాటు ప్రయాణించి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా తీరానికి సమీపంలో సముద్ర జలాల్లో దిగుతుంది. అనంతరం వారిని అక్కడి నుంచి క్వారంటైన్‌కు తరలిస్తారు. దాదాపు వారం రోజుల పాటు వ్యోమగాములు ఫ్లైట్ సర్జన్ పర్యవేక్షణలో ఉంటారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుభాంశు బృందం గత నెల 25న నింగిలోకి వెళ్లగా, 28 గంటల ప్రయాణం అనంతరం అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించింది. వీరి బృందం దాదాపు 15 రోజుల పాటు పలు ప్రయోగాలు చేసింది. ప్రయోగాల్లో భాగంగా వ్యోమగాముల బృందం తమ మానసిక ఆరోగ్యంపై అధ్యయనం నిర్వహించింది.

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు...

- రాష్ట్రపతి భవన్ ప్రకటన
- రెండు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం
- ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు.

తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

# రేపు రండి.. చర్చిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

సెక్రటరీ ప్రదీప్‌కుమార్ అగర్వాల్ పంపిన లేఖ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి అందింది. ఈ లేఖలోనే తెలంగాణ ముఖ్యమంత్రికి కూడా ఆహ్వానం పంపుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలోగా ఎజెండా కూడా పంపాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్రం కోరింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్.పాటిల్ అధ్యక్షతన ఆపెక్స్ కమిటీ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో కృష్ణా, గోదావరి నదీ బేసిన్‌ల వివాదాలను చర్చిస్తామని లేఖలో పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రులతోపాటు అధికారులు ఎవరెవరు వస్తారనే విషయాలను వెంటనే తెలియజేయాలని కోరింది. కృష్ణా నదీ జలాలు, గోదావరిపై బనకచర్ల ప్రాజెక్టు ఆమోదంపై తదితర అంశాలపై ఉభయ రాష్ట్రాల మధ్య చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే నీటి సమస్యను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని తేల్చుకోవాలని కేంద్రం సూచించిందని, సాధ్యం కాకపోతే తామే కూర్చోబెడతామని చెప్పిందని ఇటీవల ప్రజాశక్తి ప్రచురించిన సంగతి తెలిసిందే. అదే అంశాన్ని కేంద్రం సోమవారం స్పష్టం చేసింది. ఇద్దరు ముఖ్యమంత్రులు వస్తే కూర్చుని చర్చిస్తామని కేంద్ర జలశక్తిశాఖ మంత్రి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఢిల్లీలోని శ్రమశక్తి భవన్ మొదటి అంతస్తులో ఈ భేటీ జరగనుంది.

# జిఎం విత్తనాలు తీసుకోవాల్సిందే

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

జన్యుమార్పిడి (జెనిటిక్ మాడిఫైడ్ (జిఎం)) విత్తనాలను భారత్ తీసుకోవాల్సిందేనని టారిఫ్ చర్చల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. ఈ ఒత్తిడికి కేంద్రం ఇప్పటికే తలొగ్గినట్టు వస్తున్న వార్తలు నిపుణుల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. అదే జరిగితే భారత వ్యవసాయరంగం పెను ప్రమాదంలో పడుతుందని, రైతుల మెడపై కత్తిపెట్టడమేనన్న అభిప్రాయాలు వినపడుతున్నాయి. నేటి (మంగళవారం) నుండి టారిఫ్‌లపై సంప్రదింపుల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ట్రంప్ ఒత్తిళ్లపై ఎటువంటి వైఖరి తీసుకుంటారు? అధికారికంగా కేంద్ర ప్రభుత్వం ఎలా స్పందించనుందన్న అంశాలు కీలకంగా మారాయి.

ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ, పోలాండ్, హంగరీ, భూటాన్, టర్కీ, సౌదీ అరెబియాతో పాటు అనేక యూరప్ దేశాలు జిఎం పంటల సాగు, దిగుమతులను నిషేధించాయి. ఆహారభద్రత, పర్యావరణ రక్షణ అంశాలను ఆ దేశాలు ఈ నిషేధానికి కారణంగా చూపాయి. ఈ నేపథ్యంలో తాత్కాలిక వాణిజ్య ఒప్పందం పేరిట జరుగుతున్న చర్చల ప్రక్రియలో అమెరికా జిఎం విత్తనాల అంశాన్ని ముందుకు తేనుందని సమాచారం. బహుళజాతి కంపెనీలు మన దేశంలో ఉన్న విస్తారమైన మార్కెటింగ్ అవకాశాలపై కన్ను వేయడమే దీనికి కారణమని చెబుతున్నారు. పేరుకి వ్యవసాయం సహా ఫార్మా స్యూటికల్, ఆటోమొబైల్స్, స్టీల్ రంగాల సుంకాలపై చర్చలని చెబుతున్నప్పటికీ భారత వ్యవసాయరంగంపైనే అమెరికా దృష్టి కేంద్రీకరించి ఉందని, దానిలో భాగంగానే మొక్కజొన్న, సోయాబీన్, గోధుమలు లాంటి జిఎం విత్తనాలను, పంటలను కూడా అనుమతించాలని అమెరికా పట్టుబడుతోంది. ఇప్పటి వరకు ఈ తరహా పంటలను నియంత్రించ డంలో భాగంగా జన్యు ఇంజనీరింగ్ మూల్యాంకన కమిటీ (జిఇఎసి) కఠినమైన నిబంధనను అమలు చేస్తోంది. ట్రంప్ ఒత్తిడి నేపథ్యంలో వీటిని సడలించే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి.

## వాషింగ్టన్‌కు చేరిన భారత బృందం

భారత-అమెరికా వాణిజ్య ఒప్పందం కోసం భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ బృందం సోమవారం వాషింగ్టన్ చేరుకుంది. డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల గడువు ఆగస్టు 1 సమీపి స్తోండటంతో టారిఫ్‌లపై స్పష్టత కోసం నాలుగు రోజుల పాటు ఈ సంప్రదింపులు జరగనున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం, సుంకాలు, వాణిజ్య అడ్డంకులపై చర్చించడం ఈ సమావేశాల లక్ష్యమని అధికారులు చెబుతున్నారు.

## ఏమిటి ప్రమాదం?

అమెరికా జిఎం పంటలతో మట్టి, జీవవైవిధ్యం దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. పురుగుమందుల ప్రభావం, దీర్ఘకాలిక వ్యాధులపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి, యుఎస్ పేటెంట్‌ల కారణంగా రైతులు తమ స్వేచ్ఛను కోల్పోనున్నారు. భారత సాంప్రదాయ వ్యవసాయం ప్రమాదంలో పడనుంది. సేంద్రీయ వ్యవసాయం పూర్తిగా దెబ్బతిననుంది. భారత్‌లోని మొక్కజొన్న, సోయాబీన్ తదితర సాంప్రదాయ విత్తనాలు, పంటలు పూర్తిగా కనుమరుగు అవుతాయి. విత్తనాల కోసం యుఎస్ కంపెనీలపై ఆధారపడేలా చేస్తాయి. ఈ విత్తనాల కారణంగా అమెరికాలోని రైతులు ఇప్పటికే తమ సాంప్రదాయ నైపుణ్యాలను కోల్పోయారు. మన దేశంలోనే అదే ప్రమాదం జరిగే అవకాశం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన స్థానిక విత్తనాలను భద్రపరచడం, సేంద్రీయ వ్యవసాయం కనుమరుగు కావడంతో తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## భూ, నీరు విషతూల్యం

జిఎం పంటలు ఎక్కువ రసాయనాల (హెర్బి సైడ్‌లు) వాడకాన్ని కలిగి ఉంటాయి. అమెరికాలో గ్లైఫోసేట్ వాడకం 28 శాతం పెరిగి భూసారం భారీగా తగ్గిపోయింది. జిఎం పంటల జన్యు కాలుష్యం వల్ల స్థానిక పంటలు దెబ్బతింటాయి. అమెరికాలో మందులను తట్టుకునే కలుపు మొక్కలు భారీగా ఎదిగాయి. దీంతో మరింతగా విషపూరిత రసాయనాలను ఉపయోగించాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి భారత్‌లోనూ ఏర్పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. గ్లైఫోసేట్ వంటి రసాయనాలు క్యాన్సర్‌తో ముడిపడి ఉన్నాయని పలు అధ్యాయనాలు ఇప్పటికే గగ్గోలు పెడుతున్నాయి,. ఎక్కువ రసాయనాలు వాడటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చర్మ వ్యాదులు, శ్వాసకోశ సమస్యలు పెరుగుతాయి. క్యాన్సర్, ఊబకాయం, మధుమేహం, వంధ్యత్వం వంటి సమస్యలకు దారితీయవచ్చు. స్థూలంగా ప్రజా ఆరోగ్యం దెబ్బతిననుంది. జన్యు కాలుష్యం సేంద్రీయ పంటలను కలుషితం చేస్తుందని అమెరికా అనుభవాలే చెబుతున్నాయి.

## రైతులపై తీవ్ర ఆర్థిక భారం..

జిఎం విత్తనాలు బేయర్, కోర్టెవా లాంటి అమెరికా బహుళజాతి కంపెనీల పేటెంట్‌ల కింద ఉంటాయి. ఈ కంపెనీలే విత్తన ధరను నిర్ణయిస్తాయి. అమెరికాలో 2000-2015 మధ్య విత్తన ధరలను ఏకంగా 700 శాతం పెంచాయి. ఇలాంటి చర్యలు భారత్‌లో చిన్న, సన్నకారు రైతుల నడ్డి విరుస్తాయి. ప్రతీ సీజన్‌లో కొత్త విత్తనాలనే కొనవలసి ఉంటుంది. దీంతో రైతులపై భారం పడనుంది. దీనికి ఉదాహరణ బిటి పత్తి విత్తనాలే. రైతులు ఖరీదైన పత్తి విత్తనాలు, పురుగుమందుల కోసం అప్పులు చేసి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్న ఘటనలను ఇప్పటికే చూస్తున్నాము.

## క్రమంగా అమెరికాకు దాసోహం..

జిఎం విత్తనాలు పేటెంట్‌ల ద్వారా అమెరికా కంపెనీల ఆధీనంలో ఉంటాయి. ఇవి భారత రైతుల నుండి విత్తన ధరలు, రాయల్టీల ద్వారా భారీ లాభాలు ఆర్జిస్తాయి. క్రమంగా భారత వ్యవసాయరంగంపైన ఆ కంపెనీలు, వాటి ద్వారా అమెరికా ఆధిపత్యం చెలాయించనుంది. 2024లో భారత్‌కు అమెరికా 1.5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.13వేల కోట్లు) విలువ చేసే వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసింది. జిఎం విత్తనాలకు అనుమతిస్తే ఈ మొత్తం భారీగా పెరగనుంది.

## అమెరికా ప్రధాన డిమాండ్లు..

భారత్‌లో జిఎం విత్తనాలు, పంటలను అనుమతించాలి.

యుఎస్ ఆటోమొబైల్, స్టీల్ రంగాలపై టారిఫ్‌లను తగ్గించాలి.

ఔషధ రంగంలో నియంత్రణలను సరళీకరించాలి.

బ్రిక్స్ దేశాలపై 10 శాతం అదనపు సుంకం విధింపు

వాణిజ్య ఒప్పందాలను త్వరగా ఖరారు చేయాలని ఒత్తిడి. అమెరికా ఇతర ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని డిమాండ్.

# పోర్టుల రంగంలో పిపిపి

(మొదటిపేజీ తరువాయి)

జలరవాణా శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ వెల్లడించారు. సంస్కరణలతో బంగాళాఖాతం తీరం చుట్టూ వాణిజ్య కారిడార్ అభివృద్ధితోపాటు ఈ దేశాల్లో టూరిజం ప్రగతికి, క్రూయిజ్ షిప్‌ల రాకపోకలకు అనువైన వాతావరణం ఏర్పడబోతుందన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ 14 మేజర్ పోర్టుల ద్వారా ప్రస్తుతం ఏటా 1600 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరుగుతోందని, 2047 నాటికి దీన్ని పది వేల మిలియన్ టన్నులకు తీసుకెళ్లనున్నామని తెలిపారు. విశాఖలోని నోవోటల్ హోటల్‌లో బిమ్స్‌టెక్ (బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్) దేశాల కాన్‌క్లేవ్ సోమవారం ప్రారంభమైంది. ఇండియా, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థారులాండ్ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన సోనోవాల్ ఈ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ కాన్‌క్లేవ్‌లో బే ఆఫ్ బెంగాల్ (బంగాళాఖాతం) సముద్ర తీర పరిసర దేశాల వాణిజ్యం అభివృద్ధిపై ప్రధాన చర్చ జరగనుందని తెలిపారు. సముద్రంపై ఆర్థిక సహకారం అందించుకుంటూ, వాణిజ్య అవసరాల్లో వ్యూహాత్మక పాత్రను బిమ్స్‌టెక్ దేశాలు పోషించబోతు న్నాయన్నారు. బంగాళాఖాతం అంతటికీ ఈ ఏడు దేశాలకు ఒకే వాణిజ్య కారిడార్ ఉండే విధానాన్ని కేంద్రం తీసుకుందని తెలిపారు. మారిటైం ట్రాన్స్‌పోర్ట్ కో-ఆపరేషన్‌పై ఏడు దేశాల మధ్య వాణిజ్యం బలోపేతానికి సంతకాలు జరిగాయని, త్వరలో అమలవుతాయని తెలిపారు. భారత్ మిషన్ 'క్రూయిజ్ టూరిజాన్ని' ప్రమోట్ చేస్తోందన్నారు. బిమ్స్‌టెక్ దేశాల వాణిజ్యాన్ని సౌత్ ఆసియా, సౌత్ ఈస్ట్ ఆసియాకు సైతం విస్తరించే ప్రణాళిక ఉందన్నారు.

## దక్షిణ, ఆగేయ దేశాల మధ్య పెరగనున్న అనుసంధానం : కేంద్ర మంత్రి శాంతను ఠాకూర్

కాన్‌క్లేవ్‌లో తొలిరోజు పాల్గొన్న కేంద్ర పోర్టులు, షిప్పింగ్ సహాయ మంత్రి శాంతను ఠాకూర్ మాట్లాడుతూ బిమ్స్‌టెక్ ద్వారా దక్షిణ, ఆగేయ ఆసియాల మధ్య అనుసంధానం పెరగనుందని తెలిపారు. ఇది గ్లోబల్ సప్లయి చైన్‌లను పునర్నిర్మిం చేందుకు దోహదపడుతుందన్నారు. విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు కొత్త పోర్టుల అభివృద్ధి జరుగుతోందని, ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళికతో ఉన్నారని తెలిపారు.

బిమ్స్‌టెక్ సెక్రటరీ జనరల్ ఇంద్రమణి పాండే మాట్లాడుతూ విశాఖలో బిమ్స్‌టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ మారిటైం ట్రాన్స్‌పోర్టు సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పోర్టుల్లో రియల్ టైమ్ కార్గో, ట్రాకింగ్ గ్రీన్ పోర్టు దిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. షిప్పింగ్ కార్యదర్శి టికె రామచంద్రన్ (ఐఎఎస్) మాట్లాడుతూ కోస్టల్ షిప్పింగ్, క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సి ఉందని, గత పదేళ్ల కంటే పోర్టుల ద్వారా సరుకు రవాణా గణనీయంగా పెరిగిందని వివ రించారు. కాన్‌క్లేవ్ వేదికపైకి విశాఖపట్నం పోర్టు అథారిటీ (విపిఎ) చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అతిథులను సాదరంగా ఆహ్వానించారు. తన పర్యటనలో మంత్రి సోనోవాల్ పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. పోర్టులో ఆయిల్ రిఫైనరీ బెర్త్-2ను, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.


# వంద రోజుల చాలెంజ్!

(మొదటిపేజీ తరువాయి)

గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనానికి ఉండవల్లి నివాసంలో లోకేశ్ జెండా ఊపి ప్రారంభించారు.చెత్తను తరలించేందుకు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న రూ.1.91 కోట్ల విలువైన రెండు కాంపాక్టర్ వాహనాలు రాష్ట్రంలోనే మొదటిసారిగా మంగళగిరి నగరపాలక సంస్థకు అందుబాటులోకి వచ్చాయి. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తారు. ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ.1.48 కోట్ల విలువైన పాత్ హోల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ.1.2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. స్వచ్ఛ మంగళగిరి సాధనకు ఈ అధునాతన వాహనాలు దోహదపడనున్నాయి. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల చాలెంజ్‌ను అధికారులు స్వీకరించాలన్నారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. లోకేశ్ చాలెంజ్‌ను తాము స్వీకరిస్తున్నామని, స్వచ్ఛతలో మంగళగిరిని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అధికారులు చెప్పారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీం బాషా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేశ్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాన్, మంగళగిరి మండల టీడీపీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకట్, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి దారా దాసు, తాడేపల్లి రూరల్ టీడీపీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాసరావు, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.


## సంపాదకీయం

### బిగ్ గేమ్ షురూ..



బిహార్.. ఉత్తర భారత దేశంలో అతిపెద్ద రాష్ట్రాల్లో ఇదీ ఒకటి. ఇక్కడ బీజేపీ, జేడీయూ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. నితీశ్‌కుమార్ వరుసగా 15 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఈ ఏడాది చివరలో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి బిహార్‌లో ఎన్డీఏ అధికారంలో రాకుండా చేయడమే లక్ష్యంగా విపక్ష కాంగ్రెస్, ఆర్జేడీ, జన్ సురాజ్ పార్టీ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో మహారాష్ట్రలో హిందీ వ్యతిరేక నిరసనలు, ఏడీఆర్ ఎన్నికల సంస్కరణల వ్యతిరేకత, నార్వే రాయబారితో కిశోర్ సమావేశం రాజకీయ కుట్రల చర్చను రేకెత్తిస్తున్నాయి.కాంగ్రెస్, ఆర్‌జేడీలతో కూడిన ఇండియా కూటమి బిహారీ గుర్తింపు, సామాజిక న్యాయ ఎజెండాతో ముస్లిం, యాదవ, ఓబీసీ, ఈబీసీ ఓట్లను లక్ష్యంగా చేసుకుంది. ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ అగ్రకులాల ఓట్లను చీల్చడంతోపాటు యువత, నిరుపేదలను ఆకర్షిస్తోంది. కిశోర్ జేడీయూ 25 సీట్లు దాటదని, నితీశ్ కుమార్ మళ్లీ సీఎం కాబోడని సవాల్ విసిరారు. ఇండియా కూటమి సామాజిక న్యాయ ఎజెండాతో బలమైన ఓటు బ్యాంకును ఏర్పరచగలదు. ఈ క్రమంలోనే కీలక పరిణామాలు జరుగుతున్నాయిమహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే (శివసేన యూబీటీ), రాజ్ ఠాక్రే (ఎంఎన్ఎస్) హిందీని మూడో భాషగా పరిచయం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించి, 20 ఏళ్ల తర్వాత కలిశారు. ఈ నిరసనలు మహాయుతి (బీజేపీ?శివసేన) ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, హిందీ విధానాన్ని రద్దు చేయించాయి. బిహారీలపై దాడులు ఈ నిరసనలతో ముడిపడి ఉన్నాయనే అనుమానం ఉంది. ఈ నిరసనలు బీజేపీకి రాజకీయ నష్టం కలిగించి, బిహార్ ఎన్నికల్లో బిహారీ గుర్తింపును లేవనెత్తే ఇండియా కూటమి వ్యూహానికి సహకరిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రశాంత్ కిశోర్‌తో నార్వే రాయబారి సమావేశం కొత్త చర్చకు దారితీసింది. నార్వే గతంలో లిబియా, ఇథియోపియా, శ్రీలంకలో ప్రభుత్వాల మార్పుకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. ఈ సమావేశం ఎన్డీఏను ఓడించే కుట్రలో భాగమనే ఊహాగానాలు ఉన్నాయిఅసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) బిహార్‌లో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోంది, దీనిని ఎన్డీఏ ఆమోదించింది. గతంలో ఎన్నికల బాండ్ల రద్దు, రఫేల్ వివాదంలో బీజేపీని లక్ష్యంగా చేసుకున్న ఏడీఆర్, ఇండియా కూటమికి మద్దతుగా పనిచేస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. ఏడీఆర్ వ్యతిరేకత ఓటరు జాబితా సవరణను దళిత, ఓబీసీ, మైనారిటీ ఓటర్లకు వ్యతిరేకమైన చర్యగా చిత్రీకరిస్తోంది. ఇది ఇండియా కూటమికి రాజకీయంగా లాభిస్తుంది.ఎన్డీఏలో బీజేపీ 74 సీట్లతో బలంగా ఉన్నప్పటికీ, జేడీయూ 43 సీట్లతో బలహీనంగా ఉంది. చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ 243 సీట్లలో పోటీ చేస్తామని ప్రకటించి, ఎన్డీఏ ఓట్లను చీల్చే అవకాశం ఉంది. బిహార్‌లో ఎన్డీఏను ఓడించేందుకు కాంగ్రెస్, ఆర్‌జేడీ, జన్ సురాజ్ వ్యూహాత్మక కదలికలు సాగిస్తున్నాయి. మహారాష్ట్రలో హిందీ వ్యతిరేక నిరసనలు, ఏడీఆర్ ఎన్నికల సంస్కరణల వ్యతిరేకత, నార్వే రాయబారి సమావేశం రాజకీయ కుట్రల చర్చను రేకెత్తిస్తున్నాయి. ఎన్డీఏలో అంతర్గత కలహాలు, చిరాగ్ పాశ్వాన్ స్వతంత్ర వైఖరి ఇండియా కూటమికి అవకాశం కల్పిస్తున్నాయి. అయితే, విదేశీ జోక్యం ఆరోపణలకు ఆధారాలు అవసరం.. బీహార్ ఓటర్ల జాబితాలో అనేక మంది బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ దేశస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఈసీ వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం.. బంగ్లా, నేపాల్, మయన్మార్ దేశాలకు చెందిన అనేక మంది ప్రస్తుతం రాష్ట్రంలో నివాసముంటున్నారని సర్వేలో తేలింది.వారంతా ఆధార్ కార్డులు, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు లాంటి వాటిని అక్రమ మార్గాల ద్వారా పొందినట్లు సమాచారం. సర్వే చేస్తున్న క్షేత్రస్థాయి అధికారులు ఇలాంటి వారిని అనేక మందిని గుర్తించినట్లు తెలుస్తోంది. అక్రమ ఓటర్ల పేర్లను ఆగస్టు 1 నుంచి 30 వరకు గుర్తించి జాబితా నుంచి తొలగించనున్నట్లు ఈసీ వర్గాలు తెలిపాయి. అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేడమే లక్ష్యంగా ఈ సర్వే ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది.కాగా ఇలాంటి సర్వేను చివరిసారిగా 20 ఏళ్ల క్రితం చేశారు. అప్పటి నుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. కాగా అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఈసీ ఈ ప్రక్రియను చేపట్టడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఓటర్ల జాబితా సవరణపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఈసీ చర్యను కోర్టు సమర్థించింది. రాజ్యాంగంబద్ధమైన ప్రక్రియగా పేర్కొంది. అయితే, ఈసీ ఎంచుకున్న టైమ్ పీరియడ్‌ను మాత్రం కోర్టు ప్రశ్నించింది. బిహార్ ఎన్నికలు రసవత్తరంగా మారినప్పటికీ,

# రెండో భూ సేకరణకు బ్రేక్..?



**అమరావతి - సూర్య వాస్తవం**

అమరావతి రెండో విడత భూ సేకరణ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందా? సీఎం చంద్రబాబు పునరాలోచనలో పడ్డారా? తాత్కాలికంగా వాయిదా వేయడానికి సిద్ధపడ్డారా? క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నారా? అమరావతి రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జూన్ 25న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అమరావతి భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గత కొద్దిరోజులుగా అమరావతి ప్రాంతంలో అదనపు భూముల సేకరణకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే గతం మాదిరిగా అమరావతి రైతుల నుంచి అనుకున్న స్థాయిలో ఆసక్తి మాత్రం కనిపించలేదు. దీంతో తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చింది. డిప్యూటీ సీఎం పవన్‌తో పాటు మంత్రుల అభిప్రాయం మేరకు చంద్రబాబు ఈ విషయంలో వెనక్కి తగ్గినట్లు ప్రచారం సాగుతోంది.

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి కొత్త కళ వచ్చింది. ముందుగా జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి యధా స్థానానికి వచ్చింది. అదే సమయంలో గత ఏడాదిగా నిధుల సమీకరణ పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వ హామీతో ప్రపంచ బ్యాంకు తోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల రూపాయల రుణం అందింది. ఇతర మార్గాల్లో సైతం నిధుల సమీకరణ పూర్తయింది. దీంతో టెండర్లు ఖరారు అయ్యాయి. మరో రెండు నెలల్లో వేలాదిమంది ఇంజనీర్ల పర్యవేక్షణలో అహోరాత్రులు పనులు చేయించి అమరావతి నిర్మాణ పనులను కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.అయితే అంతర్జాతీయ నగరాల సరసన అమరావతిని చేర్చాలని చంద్రబాబు సర్కార్ గట్టి సంకల్పంతో ఉంది. అందుకే అదనంగా మరో 35 వేల ఎకరాల భూమిని సేకరించాలని భావించింది. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు మరికొన్ని నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రణాళిక వేసుకుంది. ఓ పదివేల ఎకరాల భూమిని ప్రభుత్వం తన వద్ద ఉంచుకోవాలని చూసింది. అయితే ఇది మంచి ఆలోచన అయినా.. అమరావతి రైతుల్లో అనేక రకాల అను మా నాలు ప్రారంభం అయ్యాయి. గత ఐదేళ్ల వైసిపి విధ్వంసాన్ని గుర్తించు కొని.. లేనిపోని ఇబ్బందులు ఎందుకన్నది అమరావతి రైతుల అభిప్రాయం. చంద్ర బాబు సమర్థతపై వారికి నమ్మకం ఉన్నా.. ఒకవేళ భవి ష్యత్తులో అధికారం మారితే పరిస్థితి ఏంటన్న అనుమానం మాత్రం వారిని వెంటాడుతోంది. అందుకే వారంతా ఈ అదనపు భూసేకరణను వ్యతిరేకిస్తు న్నారు. తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు కొందరు మంత్రులు. అదనపు భూసేకరణకు అమరావతి రైతులు వ్యతిరేకిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం స్పందించారు. అదనపు భూసేకరణ పేరుతో లేనిపోని ఇబ్బందులు ఎందుకని అన్నారు. అమరావతి రాజధాని భూ సేకరణకు సంబంధించి మంత్రులు ఇష్టారాజ్యంగా ప్రకటనలు చేయడాన్ని కూడా ప్రస్తావించారు. ఇప్పటివరకు అమరావతి రాజధానిని వ్యతిరేకించిన వైసీపీ వర్గాలకు ఇది అవకాశం ఇచ్చినట్టు అవుతుందని కూడా చెప్పుకొచ్చారు.

దీంతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జనసేన అధినేత పవన్ మాట్లాడిన సందర్భం కూడా ఇది తొలిసారి. దీనిపై చంద్రబాబు స్పందించారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేసి అమరావతి రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుందామని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరావతిలో అదనపు భూసేకరణకు సంబంధించి ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

# గుడివాడలో రప్పా రప్పా రాజకీయాలు

**విజయవాడ - సూర్య వాస్తవం**

గుడివాడలో టీడీపీ, వైసీపీ మధ్య రోజంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గుడివాడ నియోజకవర్గంలో వైసీపీ , టీడీపీ రెండు ఒకే రోజు నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు పెట్టుకున్నాయి. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో వైసీపీ విస్తృత స్థాయి సభ ఏర్పాటు చేసింది. ఏడాది పాలన అయిన సందర్భంగా టీడీపీ కూడా తొలి అడుగు కార్యక్రమం ఏర్పాటు చేసుకుంది. అదే సమయంలో వైసీపీ కార్యక్రమానికి కొడాలి నాని వస్తారన్న ప్రచారం జరిగింది. రప్పా రప్పా నరుకుతామని పేర్ని నాని హెచ్చరించిన వీడియో వైరల్ అయిన సమయంలో.. ఆయన కూడా వస్తారని తెలియడంతో టీడీపీ కార్యకర్తలు.. పెద్ద ఎత్తున గుడివాడలో గుమికూడారు. అదే సమయంలో మాజీమంత్రి కొడాలి నాని, సీఎం చంద్రబాబు బూట్ పాలిష్ చేస్తున్నట్లు నెహ్రూ చౌక్ సెంటర్లో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. కుప్పంలో చంద్రబాబు గెలిస్తే...బూట్ పాలిష్ చేసి కాళ్ళ దగ్గర ఉంటానంటూ కొడాలి నాని చేసిన చాలెంజ్ నిలబెట్టుకోవాలంటూ.. గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పేరుతో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. వైసీపీ నేతలు కూడా మోసం గ్యారంటీ ఫ్లెక్సీలు వేశారు. అయితే వాటిని టీడీపీ కార్యకర్తలు చింపేశారు. ఉద్రిక్త పరిస్థితి ఏర్పడటంతో కొడాలి నాని సమావేశానికి రాలేదు. గుడివాడ వన్ టౌన్ పీఎస్ లో సంతకం చేసి హైదరాబాద్ వెళ్లిపోయారు కొడాలి నాని. ముఖ్యమైన నాయకులు ఎవరూ రాకపోవడంతో.. ద్వితీయ శ్రేణి నేతలతోనే గుడివాడ నియోజకవర్గంలో సమావేశాన్ని పూర్తి చేశారు. రప్పా రప్పా మీతోనే మొదలు పెడుతామని.. కొడాలి నాని ముఖ్య అనుచరుడు మెరుగుమాల కాళీ సమావేశంలో హెచ్చరించారు. అదే సమయంలో గుడివాడ పట్టణంలోని 19, 20, 23,



24వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ంఖూచిఅ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు తో కలిసి కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజలకు వివరించారు. వైసీపీ ముఖ్యనేతలెవరూ గుడివాడ రాకపోవడంతో.. ఉద్రిక్తలు ఘర్షణల వరకూ వెళ్లకుండా ఆగిపోయాయి.

**వైరల్‌గా మారిన నాని ఆడియో**

ఏపీ మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని ఏపీలో అల్లర్లకు తెరలేపాలని కుట్ర పన్నుతున్నట్లు తెలుస్తోంది. గుడివాడ వివాదంపై పేర్ని నాని ఫోన్ సంభాషణ లీక్ అయ్యింది. గుడివాడ వివాదంతో రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు సృష్టించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఆయన మాటల్లో తెలుస్తోంది. గుడివాడ ఘటనను బీసీ మహిళపై జరిగిన దాడిగా చిత్రీకరించాలని, దాడి నారా లోకేశ్?పైకి తోసేద్దామని ఆయన అన్నారు.'గుడివాడలో జడ్పీ ఛైర్?పర్సన్? కారుపై జరిగిన దాడి ఘటనను ఓ బీసీ మహిళపై దాడి అంటూ రాష్ట్రవ్యాప్తంగా మనవాళ్లందరితో కలిసి గోల చేయించాలి. బీసీ గౌడ మహిళ అని అందరూ బయట కొచ్చి చెప్పాలి. పైనుంచి లోకేశ్ చెప్పడంతో గుడివాడ తెదేపా ఎమ్మెల్యే, అతని అనుచరులు చేశారని ప్రచారం చేద్దాంజ మన వాళ్లందరికీ మన నాయకుడి (జగన్)తో చెప్పిస్తేనే అందరూ గట్టిగా చేస్తారు. మన నాయకుడు చెబితేనే వింటారు. రాష్ట్రవ్యాప్తంగా గట్టిగా కులం పేరుతో ఆందోళనలు చేద్దాం' అని పేర్ని నాని మాట్లాడిన ఫోన్ సంభా షణ తాజాగా లీక్? అయ్యింది. కూటమి ప్రభుత్వానికి, వైకాపా మధ్య జరిగిన గొడవకు కులం రంగు పులిమి వివాదం చేయాలని నాని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. వీడియో కాల్? లీక్? అవడంతో.. ఇదీ పేర్ని నాని నిజ స్వరూపమని కూటమి నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని కుయుక్తులు పన్నుతున్నా రని ఫైర్? అవుతున్నారు. నీచమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నేతల్ని చంపాలని పార్టీ కార్యకర్తల్ని రెచ్చగొడుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న కొన్ని గంటల్లోనే ఈ వీడియో కాల్? లీక్? అయ్యింది. అంతకుముందు ఆయన ఆయన తమ పార్టీ నేతలకు ప్రత్యర్థులను ఎలా చంపాలో హితబోధ చేశారు. "చీకట్లో కన్ను కొట్టి చంపేయాలి .. ఉదయమే వెళ్లి ఏమీ తెలియనట్లుగా పరామర్శించాలని" సూచించారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పేర్ని నాని గతంలో కూడా టీడీపీ నాయకులపై పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.


# ఆచి తూచి అడుగులు వేసినా...

**తిరుపతి - సూర్య వాస్తవం**



జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2014 లో పార్టీ పెట్టినా పార్టీని విస్తరించకపోవడానికి కారణం ప్రధానమైనది నేతలు పార్టీని ఇబ్బందిపెడతారనే. అందుకే ఆయన అన్ని నియోజకవర్గాల్లో ఇబ్బడి ముబ్బడిగా నేతలకు ఇన్ ఛార్జి పదవి ఇచ్చేసి జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నించలేదు. పార్టీ బలపడకపోయినా పరవాలేదు కానీ, నేతల వల్ల పార్టీకి, తనకు వ్యక్తిగతంగా చెడ్డపేరు రాకూడదనే గత పదేళ్ల నుంచి ఆయన ఆచితూచి నేతల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నారు. తనకు నమ్మకమైన నేతలను మాత్రమే నియమించారు. అదీ తనకు సంబంధించిన వారు, దగ్గరగా ఉన్న వారు సిఫార్సు చేసిన వారికి మాత్రమే పదవులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పెట్టి పదేళ్లవుతున్నా జనసేన బలోపేతం పై పవన్ కల్యాణ్ దృష్టి పెట్టడం లేదని, కనీసం ఇన్ ఛార్జులను కూడా నియమించడం లేదని, పదవులను అప్పగించడం లేదన్న విమర్శలను ఆయన పెద్దగా పట్టించుకోరు. లైట్ గానే తీసుకుంటారు. పార్టీ పదవి ఇచ్చిన తర్వాత నేతలు తనకు తెలియకుండా ఏదైనాఅవినీతి ఆరోపణలను ఎదుర్కొన్నా, మరేదైనా కేసులో ఇరుక్కుంటే తన పరువు ప్రజల్లో దెబ్బతింటుందని, అందుకే తక్కువ స్థానాల్లో పోటీ చేసి అయినా పూర్తి స్థాయి విజయం సాధించి అధికారంలోకి రావాలని ఆయన తొలి నుంచి ఆలోచనలో ఉన్నారు. అందులో భాగంగానే గత ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా పొత్తును ప్రకటించి కేవలం 21 నియోజకవర్గాల్లోనే పోటీ చేస్తామని ప్రకటించారు. అప్పుడు కూడా ఆయన విమర్శలు ఎదుర్కొన్నారు. 21 స్థానాలను తీసుకోవడమేంటని, జనసేన కారణంగానే కూటమి ఏర్పడిందని, అందువల్ల ఎక్కువ స్థానాలను తీసుకోవాలని పవన్ కల్యాణ్ పై పలువురు కామెంట్స్ చేసినా ఆయన పట్టించుకోలేదు. ఎమ్మెల్యేలు తక్కువగా ఉంటే వారిపై నిఘా పెట్టడంతో పాటు వారి పనితీరును ఎప్పటికప్పుడు గమనించవచ్చని, ఎక్కువ సంఖ్య అయ్యే కొద్దీ సమాచారం తెప్పించుకోవడం కూడా కష్టంగా మారుతుందని, టీడీపీ, వైసీపీలకు పోటీగా జనసేన కూడా తయారవ్వడం మినహా మరొకటి ఉండదని పవన్ కల్యాణ్ చంద్రబాబుపై పెద్దగా ఒత్తిడి తేకుండానే తనకు ఇచ్చిన సీట్లతోనే సరిపుచ్చుకుని వాటన్నింటిలో అభ్యర్థులను గెలిపించు కున్నారు- ఇక ఎమ్మెల్యేల సంగతి అలా ఉంచితే పార్టీ ఇన్ ఛార్జుల విషయంలోనూ చాలా ఆచితూచి వ్యవహరించేవారు. అలాంటిది శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి కోటా వినుత విషయంలో తప్పుడు సమాచారం అందించారని కొందరు నేతలపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వినుత హత్య కేసులో ఇరుక్కుని పార్టీ పరువును దిగజార్చారని, వైసీపీకి విమర్శించడానికి అవకాశాలు కల్పించినట్లయిందని కూడా పవన్ కల్యాణ్ నేతలపై మండి పడినట్లు తెలిసింది. ఇటువంటి వారికి పదవులు ఇచ్చి తప్పు చేశామని కూడా పవన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. అందుకే పవన్ కల్యాణ్ ఇకపై పదవులు ఇచ్చే సమయంలోనూ ట్రాక్ రికార్డు చూసి మరీ ఇచ్చేందుకు మరింతగా అధ్యయనం చేయాలని నేతలకు సూచించినట్లు తెలిసింది.

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన డీఆర్ఓ



**రాయచోటి-సూర్య వాస్తవం, జులై 14:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణానికి సోమవారం విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్లు , భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీ.సీ. జనార్దన్ రెడ్డికి అన్నమయ్య జిల్లా డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ మధుసూదన్ రావు రాయ చోటిలో పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. డిఆర్ఓ మధుసూదన్ రావు తో పాటు ఆర్డీవో ఏ. శ్రీనివాస్ కూడా మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ సంతోషం వ్యక్తం చేశారు.

## పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలి

### - స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలి : సిపిఎం



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూలై 14:** సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,,పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడీశ్వర్ రెడ్డి భవనం నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి డి గోపాల్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెంచిందని ట్రూ ఆఫ్ పేరుతో ప్రజలపై భారాలు వేసిందని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మేము అధికారంలోకి వస్తే వైసిపి ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను రద్దు చేస్తామని రాబోయే కాలంలో చార్జీలు పెంచబమని ఎన్నికల ప్రచారంలో భాగంగా కూడా కూటమి ప్రభుత్వం నాయకులు వాగ్దానాలు చేసి హామీల్లో కూడా ఈ విషయం చేర్చడం అనంతరం అధికారం చేపట్టిన వెంటనే ట్రూ ఆఫ్ చార్జీలు పెంచి ఆదానీలతో ఒప్పందం చేసుకున్న స్మార్ట్ మీటర్లు కూడా బిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రంగారెడ్డి, దస్తగిరి, గంగన్న, సురేంద్ర, సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శివపార్వతులు



**పామిడి -సూర్య వాస్తవం, జులై14:** పామిడి పట్టణంలో పెన్నా నది ఒడ్డున వెలసిన పురాతన భోగేశ్వర స్వామి దేవాలయంలో ఆషాడమాసం మూడవ సోమవారం సందర్భంగా విశేష పూజలు, అభిషేకాలు, అలంకరణ చేశారు స్వామి, అమ్మవార్లకు వివిధ రకాల కాయగూరలు, ఆకు కూరలు, పళ్ళు, పూలతో అలంకరణ చేశారు. దూప, దీప, నైవేద్యలు సమర్పించారు. అనంతరం మహా మంగళ హారతి గావించి తీర్థ ప్రసాదాలు అందించారు చుట్టుపక్కల గ్రామాల భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలి

### - సమ్మెను విరమింప చేయాలి
### - బిసీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు



**రాయచోటి టౌన్- సూర్య వాస్తవం, జూలై 14:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వేతనాల పెంపు, సంక్షేమ పతకాల అమలు వంటి సమస్యల పై న్యాయ సమ్మతమైన సమస్యలపై సోమవారం రెండో రోజున నిరవధిక సమ్మె సందర్భంగా నల్ల రిబ్బన్లతోనూ, దీక్షా శిబిరంలోనే వంటా వార్పుతో నిరసన చేశారు.5 మంది దీక్షలో కూర్చు న్నారు. సమ్మె వలన నీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ ఇతర అత్యవసర పౌర సర్వీసులకు పలు పట్టణాలు, నగరాల్లో అంతరాయం ఏర్పడిందని ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ మంత్రి, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం సరికాదు. తక్షణమే జోక్యం చేసుకొని కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలి. వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని, నిలిచిపోయిన పౌర సదు పాయాలను పునరుద్ధ రించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ మాట్లాడుతూ,,, మున్సిపల్ కార్మికుల న్యాయ సమ్మతమైన ఆందోళనకు పారిశుధ్య విభాగపు కార్మికులు పూర్తి స్థాయి మద్దతు తెలుపుతున్నదన్నారు. వైసీపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ ఫయాజ్ సలీంలు మాట్లాడుతూ భుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెంచి వారి కష్టాలు తొలగి ంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది అక్బర్, శంకరయ్య, ఈశ్వర్ రెడ్డి, మల్లికార్జున, రమణ, రమేష్, రమాదేవి,వెంకటలక్ష్మి, మౌనిక, దేవా, కృష్ణారెడ్డి, బ్రహ్మయ్య, శానిటేషన్ వర్కర్స్ చెన్నయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## గాలి వాటంలో గెలిచి
# గాలి మాటలు మాట్లాడుతున్నావు

- జీఓ చూపించమంటే ఎందుకు అంత మంట
- మావెంట రండి అభివృద్ధి చూపిస్తాం
- ఎమ్మెల్యే దగ్గుపాటి పై మేయర్ మహమ్మద్ వసీం విమర్శలు




**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, జూలై 14:** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గాలి వాటంలో గెలిచి గాలి మాటలు మాట్లాడుతున్నారని మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, బీసీ సెల్ అర్బన్ నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మన్న, కార్పొరేటర్లు, నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర వ్యహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ... గత ఎన్నికల సమయంలో అపద్ధాలు, మోస పూరిత హామి లతో అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు యేడాది పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా,ఒక్క అభిరుద్ది కార్యక్రమం కూడా చేపట్ట లేదన్నారు. అయినా ప్రజలను మభ్యపెట్టేందుకు సుపరిపాలన అంటూ ప్రజల వద్దకు వెళ్తున్నారని విమర్శించారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలో రెండు రోజులు మాత్రమే స్థానికంగా వుండేవారని సుపరిపాలన కార్యక్రమం కోసం ఇప్పుడు 10 రోజులుగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు. సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎప్పటిలాగే చెప్పిన అపద్దాలనే చెపుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. నగరంలో రూ.118 కోట్లతో అభిరుద్ది చేశాను అని చెపుతున్నారని,ఇందులో రూ.31 కోట్లు జనరల్ ఫండ్స్ పనులు,ఎన్ క్యాప్ నిధులు రూ.15 కోట్లు,రూ.12 కోట్లుతో డంప్ యార్డ్ అభిరుద్ది పనులు చేసినట్లు అపద్దాలు చెపుతున్నారని ఆరోపించారు.అదే విధంగా రుద్రంపేట రోడ్ నేనే చేశాను,నారాయణ పురం బ్రిడ్జి నేనే నిర్మించా,పంగల్ రోడ్ నుండి బళ్లారి బైపాస్ వరకు ఫోర్ లైన్ రోడ్ టీడీపీ హయాంలోనే మంజూరు అయ్యింది అంటూ గాలి మాటలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నారాయణపురం బ్రిడ్జి నిర్మాణానికి 15.11. 2023న, రుద్రంపేట రోడ్ నిర్మాణానికి 27 07 2021 జీఓలు విడుదల అయ్యాయని గుర్తించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగర అభిరుద్దికి సంభందించి విడుదలైన జీఓ ఒక్కటి ఉంటే చూపించమంటే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని,పెద్దలను గౌరవించి నిజాలు మాట్లాటడం ఇప్పటికైనా నేర్చుకోవాలని సూచించారు.వైసీపీ హయాంలో నగరంలో 211 అభిరుద్ది పనులు మంజూరు చేసి టెండర్లు పిలిస్తే కుట్రరద్దు చేశారు అధికారంలోకి రాగానే ఆ పనులు రద్దు చేశారన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో అనంత వెంకటరామిరెడ్డి కృషితో నగరంలో జరిగిన అభిరుద్ది యేడాది కూటమి పాలనలి జరిగిన అభిరుద్ది ఏమిటో ప్రజలు గమనించాలని,నేడు కూటమి నేతల ఒత్తిళ్లతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.


అదే విధంగా ఐదేళ్ల లో నగరంలో ప్రశాంతంగా ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు దౌర్జన్యాలు భూకబ్జాలు అధికం కావడమే కాకుండా స్వంత పార్టీ నేతపై హత్యాయత్నం,రూమ్ ఇవ్వలేదని లాడ్జ్ పై దాడి,బార్ పై దాడి వంటి ఘటనలలో ముఖ్య నాయకుడిపైనే ఆరోపణలు వచ్చాయని,వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధుపై దాడి,జెడ్పి చైర్మన్, మేయర్ ఛాంబర్ లలో దౌర్జన్యంగా ప్రవేశించిన తీరు కూటమి నేతల దౌర్జన్యాలకు నిదర్శనమని విమర్శించారు.ఇలాంటి వాటికి మేము బయపడమని ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తూనే ఉంటామని,ధైర్యంగా ప్రజలలోకి వెళ్తామని స్పష్టం చేశారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ కూటమి పాలనలో దళితులపై దాడులు అధికమయ్యాయని, దళితుల అసైన్డ్ భూములు రిజిస్టర్ కాకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు. విజయవాడలో వైసీపీ హయాంలో నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ స్మృతివనంను నిర్వీర్యం చేసేలా ప్రవేట్ పరం చేస్తున్నా దళిత హెూంమంత్రి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని విమర్శించెదుకే వీరికి పదవులు ఇచ్చినట్లు ఉన్నారని ఆరోపించారు. నగర టీడీపీలోకి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చీమల పుట్టలో పాములా చేరి సంపదపై దృష్టి తప్పా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. నగర అభిరుద్దిపై ప్రెస్ క్లబ్ లో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.అర్బన్ బీసీ విభాగం అధ్యక్షులు లక్ష్మన్న మాట్లాడుతూ కూటమి నేతలు బీసీ మహిళా జెడ్పి చైర్మన్ పై దాడి చేయడం అప్రజాస్వామికమన్నారు.వైసీపీ హయాంలో చిన్న ,చిన్న సందులలో కూడా సిమెంట్ రోడ్లు వేశామని మీరు సుపరిపాలన కార్యక్రమం కోసం నడిచి వెళు తున్న రోడ్లు కూడా మేము వేయించినవేనన్నారు.మీరు నిర్వహిస్తున్న తొలి అడుగు కార్యక్రమం ఆఖరి అడుగు అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, రహంతుల్లా,కమల్ భూషణ్, శ్రీనివాసులు, సంపంగి రామాంజినేయులు, ఇషాక్, కో అప్షన్ సభ్యులు శంషుద్దీన్,నాయకులు రామచంద్ర, దాదు,రియాజ్, కుళ్లయిస్వామి, మహబూబ్ బాషా ,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో అనంతపురం
# నియోజకవర్గాన్ని నెంబర్-1గా నిలుపుతాను

- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- హమాలీకాలనీలో పదేళ్ల నుంచి రోడ్డు వేయలేదన్న కాలనీ వాసులు
- జగన్ రెడ్డి వ్యవస్థల్ని నాశనం చేసి..పరదాల చాటున తిరిగారన్న ఎమ్మెల్యే



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 14:** రానున్న నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో అనంతపురం నగరాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 26వ డివిజన్ హమాలీ కాలనీలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అలాగే ప్రజల సమస్యలను కూడా తెలుసుకున్నారు. హమాలీ కాలనీలో గత పదేళ్ల నుంచి రోడ్డు వేయలేదని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారని.. అప్పటినుంచి ఈ కాలనీ వైపు ఎవరూ చూడడం లేదన్నారు. కచ్చితంగా రోడ్డు సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో నగరంలో చిన్న డ్రైనేజీ కానీ, రోడ్డు వేసిన పాపాను పోలేదన్నారు. నగరాన్ని పూర్తిగా అధ్వానంగా మార్చేసారన్నారు. ఏడాది కాలంలో 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. జగన్ రెడ్డి ఐదేళ్లలో వ్యవస్థలన్నింటినీ సర్వ నాశనం చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏడాది కాలంలోనే దీనిని గాడిలో పెట్టారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాని పరిస్థితుల్లో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. ఇప్పటికే 9.50 లక్షల కోట్లు పెట్టుబడులు, 8.50 లక్షలు ఉద్యోగాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. కనీసం జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లాలన్నా పరదాలు కట్టుకొని వెళ్లేవారని విమర్శలు చేశారు. ఏపీని దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్న లక్ష్యంతోనే ఆయన ముందుకు వెళు తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ నాయకులు తమ్మినేని వేణుగోపాల్, కేశవ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దీన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, యాదవ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు నారాయణస్వామి యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, సరళ, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా సుపరిపాలనలో తొలి అడుగు



**రాయచోటి-సూర్య వాస్తవం, జులై 14: మంత్రి మండిపల్లి** రాంప్రసాద్‌రెడ్డి ఆదేశానుసారం రాయచోటి పట్టణం అలీమాబాద్ వీధి లోని 134 వ బూత్ కమిటీ ఏరియాలో సోమవారం రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వతన్ నిసార్, ప్రభుత్వం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఖాదర్ బాషాతో కలిసిసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న పెన్షన్లు, చదివే పిల్లలు అందరికీ ఇచ్చిన తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు , అన్నదాత సుఖీభవ,గురించి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచిపెట్టి ప్రజలను అడిగితే ఇది మంచి ప్రభుత్వం అని స్థానిక ప్రజలు అంటున్నారని వారు చెప్పారు. మీ సమస్యలు ఏదైనా ఉంటే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసు కురావాలని సమస్యలను తక్షణమే పరిష్క రిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేతలు మస్తాన్, ఖాదర్ మొహి యుద్దీన్, పటాన్ మహమ్మద్, హజరత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

### కడప -రాయచోటి - మదనపల్లె- బెంగుళూరు

## బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ పూర్తి చేయాలి

### -సిఎం చంద్రబాబు నాయుడుకి యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బహిరంగ లేఖ



**రాయచోటి టౌన్ -సూర్య వాస్తవం, జూలై 14:** కడప -రాయచోటి- మదనపల్లె- బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బహిరంగ లేఖ వ్రాశారు. బెంగళూరు రైలు మార్గంపై సిఎం చంద్రబాబు నాయుడుకు రాసిన లేఖను సోమవారం రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఈ మెయిల్ ద్వారా పంపారు. రాయలసీమ ప్రాంత రైతులు, వినియోగదారులు, అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి కోసం 2008-09 రైల్వే బడ్జెట్ లో కడప-రాయచోటి-మదనపల్లె- బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలుమార్గం మంజూరైందని లేఖలో తెలిపారు. రైలు మార్గం పొడవు 255.40 కిలోమీటర్లు అని, ఇందులో 205 కిలో మీటర్లు ఆంధ్రప్రదేశ్ లో, 50 కిలో మీటర్లు కర్నాటక రాష్ట్రంలోకి ఉందన్నారు. నిధులలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించే షరతులతో మంజూరైందని తెలిపారు. 2008- 09 అంచనాల మేరకు ప్రాజెక్టు వ్యయం రూ 3038 కోట్లుతో 2010 సెప్టెంబర్ మాసంలో అప్పటి రైల్వే మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారని చెప్పారు. నాలుగు దశల్లో ప్రాజెక్టు పని పూర్తి చేయాలని నిబంధనలు ఉన్నట్లు చెప్పారు. మొదటి దశలో కడప నుండి పెండ్లిమర్రి వరకు, రెండవ దశలో పెండ్లిమర్రి నుండి లక్కీ రెడ్డిపల్లె-రాయచోటి-వాల్మీకిపురం- వాయల్పాడు - మదనపల్లె వరకు, మూడవ దశలో మదనపల్లె నుండి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు అయిన ముల్బాగల్ వరకు, నాల్గవ దశలో కర్ణాటకలోని ముల్బాగల్ నుండి కోలార్ వరకు నిర్మాణం పూర్తి అయ్యే విధంగా రూపకల్పన జరిగిందని తెలిపారు. ఇందులో మొదటి దశ కడప నుండి పెండ్లిమర్రి వరకు 21.80 కిలో మీటర్ల పని పూర్తి అయ్యిందని లేఖలో సిఎం దృష్టికి తెచ్చారు. రూ. 351కోట్లు ఖర్చు మాత్రమే చేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వాటాగా గత కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాలు రూ 132.39 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 2019లో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన నిధులు చెల్లించని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపి వేసినట్లు తెలిపారు. పుండు మీద కారం చల్లినట్లు ఈ రైల్వే లైన్ వద్దని దానికి బదులుగా ముద్దనూరు - పులివెందుల- ముదిగుబ్బ నూతన రైల్వే లైన్ మంజూరు చేయమని వైసీపీ ప్రభుత్వం 2021 జూలై 17వ తేదిన లేఖ రాయడం జరిగిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రగతి నిరోధక చర్య చేపట్టిందని చెప్పారు. వైసిపి కొత్త ప్రాజెక్టును మంజూరు చేయమని కోరాలని ,కాని మంజూరై రూ 351కోట్లు ఖర్చు చేసి 21.80 కిలోమీటర్లు పూర్తి చేసిన ప్రాజెక్టును వద్దని లేఖా వ్రాయడం చారిత్రిక తప్పిదమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు వెంటనే చెల్లించి రైల్వే శాఖ పనులు పునః ప్రారంభించేటట్లు కృషి చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖంగా ప్రతి పక్ష పాత్ర పోషిస్తూ ఉన్న వైఎస్సార్ సీపీ పార్టీ ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకొని పార్లమెంటు సమావేశాల్లో ఈ రైల్వే లైన్లు నిర్మాణం కోసం ,నిధులు మంజూరు కోసం, కృషి చేయాలని,మరి ముఖ్యంగా కడప, రాజంపేట పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి,పి.వి.మిథున్ రెడ్డిలు పార్లమెంటు సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కడప జిల్లా ఎర్రగుంట్ల ప్రాంతానికి చెందిన, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ నుంచి బిజెపి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సి.యం.రమేష్, అలాగే గతంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ నుంచి బిజెపి తరపున పోటీ చేసిన, ఇప్పటికే రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గ నుంచి బిజెపి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న దగ్గుపాటి పురంధేశ్వరి గారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు కోసం కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే రాజంపేట ప్రాంతానికి చెందిన వ్యక్తి, రాజ్యసభ నందు వైయస్సార్ సిపి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మేడా రఘునాథరెడ్డి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని ప్రజాప్రతినిధులతో కలిసి కూటమి ప్రభుత్వం రైల్వే లైన్ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా తేదేపా,జనసేన పార్టీలకు చెందిన రాయలసీమ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైల్వే లైన్ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరుకు కృషి చేయాలని ఆయన కోరారు. రాయలసీమ ప్రాంతంలోని ప్రజా రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది



**రాయచోటి-సూర్య వాస్తవం, జూలై 13:** ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడానికి నూతనంగా పండ్లు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయలు వివిధ రకాల పంటల సాగుకు పూర్తిగా ప్రోత్సాహకం ఉద్యాన పంటల కోతానంతరం గ్రేడింగ్, ప్యాకింగ్ చేసి నిలువ ఉంచేందుకు ప్రభుత్వం ఉద్యాన సమగ్ర అభివృద్ధి మిషన్ కింద 2025 - 26 సంవత్సరాలు సంబంధించి పంటల సాగుకు అమలవుతున్న వివిధ పథకాలను ఆమె తెలియజేశారు. నీటి ఎద్దడి పరిస్థితుల్లో నీటి కుంటలకు 75% సబ్సిడీ కింద నిధులు మంజూరు చేయబడును అన్నారు. అలాగే కోల్డ్ రూములు, సోలార్ పవర్ కోల్డ్ రూములు, సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లు రాయితీలతో మంజూరు చేయమని అన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉద్యాన శాఖ అధికారిని సంప్రదించాలని ఆమన్నారు.

## 10వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు'



**పామిడి -సూర్యవాస్తవం, జులై 14:** పామిడి పట్టణం 10వ వార్డులో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం ఆదేశాలతో టీడీపీ పార్టీ పామిడి -గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో పామిడి 10వ వార్డులో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వారికి ఏ ఏ పథకాలు అందినాయ వారి సమ స్యలు ఏమున్నాయో తెలుసుకొని మై టిడిపి యాప్‌లో పొందుపరచడం జరిగినది ఈ కార్యక్రమం లో బూత్ కన్వీనర్ , ఈడిగ గాదిలింగప్ప .వెంకటరమణ. బాబావలి .సుధీర్. నరసింహులు . లోకనాథ్ గౌడ్. కొండాపురం రఫీ. కబీర్. ఆయుబుఖాన్ .ముదాస్.టీడీపీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే

## ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

### - జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

### -అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్



**రాయచోటి టౌన్ - సూర్య వాస్తవం, జూలై 13:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు.రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీదారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. **ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు:** వాల్మీకిపురం మండలానికి చెందిన అంజప్ప తన కుడికాలు ను అనారోగ్య కారణాల రీత్యా పూర్తిగా తీసివేయడం జరిగిందని, అనకు త్రిచక్ర వాహనాన్ని ఇప్పించగలరని జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు. నందలూరు మండలానికి చెందిన సాంబశివనాయుడు తన కూతురికి వివాహమైనదని అందువల్ల తన కూతురిని తన హౌస్ హోల్డ్ మ్యాపింగ్ నుండి వేరు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు. రాయచోటి లో నివసిస్తున్న చాంద్ భాషా తనకు 75 సంవత్సరాల వయసని, ఎటువంటి పని చేయలేని పరిస్థితులలో ఉన్నానని, తనకు వృద్ధాప్య పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టిన

## పి-4 దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోంది

### - ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బంది, ప్రజలకు పూర్తి అవగాహనతో పి-4 కార్యక్రమం విజయవంతం అవుతుంది: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

### - ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా పి-4

### - పీలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం మార్గదర్శకులు ముందుకు రావాలి: ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి




**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూలై 14:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోందని, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, ప్రజలకు పూర్తి అవగాహనతో పి-4 కార్యక్రమం విజయవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం పీలేరు నియో జకవర్గం కలికిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ స్వర్ణాంధ్ర - 2047 కార్యక్రమంలో భాగమైన పేదరికం లేని సమాజం - పి-4 కార్యక్రమం పై పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ప్రజలకు నియోజకవర్గస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలంలో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పి 4 కార్యక్రమం పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పై ఉద్యోగులకు అవగాహన కల్పించడం సరిపోదని ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నందుకే ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు , ప్రజల సమన్వయంతో ప్రజల యొక్క అవసరాలను గుర్తించి తగిన మార్గదర్శలతో మ్యాప్ చేయవచ్చన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమంలో సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగునున్న 20 శాతం మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి పాటుపడనున్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 66,024 బంగారు కుటుంబాలను గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించామన్నారు. 2029 కల్లా పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులను బంగారు కుటుంబాలతో లింక్ చేసి బంగారు కుటుంబాలకు మార్గదర్శి చేయూత ఇచ్చి వారి అభ్యున్నతికి పాటుపడేలా చేయాలన్నారు. ఆర్థిక సహాయం చేయలేని వారు మాట సాయం లేదా చదువు చెప్పించడం లేదా అవకాశాలను చూపించడం ద్వారా బంగారు కుటుంబాలకు చేయూ తనివ్వచ్చని ఈ దిశగా మార్గదర్శకులను ఎంపిక చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం మార్గదర్శకులు ముందుకు రావాలన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వివరించినట్లుగా ప్రజా ప్రతినిధులు సచివాలయ ఉద్యోగులు, బంగారు కుటుంబాల సమన్వయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి-4 ఆశయం నెరవేరుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ స్వర్ణాంధ్ర - 2047లో భాగంగా పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శలతో లింక్ చేయడం ద్వారా పేదరికం లేని సమాజం నిర్మించబడుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రపంచంలోనే వినూత్నమైనదని దీర్ఘకాలంలో దీని ఫలితాలు ఎన్నో చూడబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న ఎన్నారైలు కాంట్రాక్టర్లు పారిశ్రామికవేత్తలు తదితరులను మార్గదర్శ కులుగా తీసుకుని అట్టడుగున ఉన్న 20 శాతం మంది బంగారు కుటుంబాలతో లింక్ చేయబోతున్నామని పేర్కొన్నారు. బంగారు కుటుంబాలకు అవసరానికి తగినట్లుగా మార్గదర్శలను ఎంపిక చేసుకొని లింక్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పీలేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి, పిడిఆర్డిఏ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పీలేరు నియోజకవర్గ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ సేవల గురించి అర్జీదారులకు

## అర్థమయ్యే భాషలో బొమ్మలు, వీడియోలు రూపొందించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, జులై 14 :** వివిధ రకాల రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవల గురించి పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలను అందించే అర్జీదారులకు అర్థమయ్యే భాషలో బొమ్మలు, వీడియోలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులకు వివిధ రకాల రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవలు గురించి సరైన విధంగా అర్థమయ్యేటట్లు బొమ్మలు గీయాలన్నారు. స్థానిక భాషలోనే అర్థమయ్యే విధంగా వీడియోలు రూపొందించాలన్నారు. సబ్ డివిజన్ అంటే ఏమిటి, చుక్కల భూమి, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కోర్టులు, మిగులు భూమి అంటే ఏమిటి, సరిహద్దులు చూపించడం, భూమి ఆక్రమణ, జాయింట్ ఎల్పీఎంలు, రీసర్వేలో విస్తీర్ణం తగ్గడం, అలైన్మెంట్, వెబ్లాండ్ కరెక్షన్, ఇళ్ల పట్టా, తదితర అంశాలపై పూర్తిగా అవగాహన కలిగేలా బొమ్మలను గీయాలని, వీడియోలు రూపొందించాలని సూచించారు. అర్జీదారులకు ఏ విధంగా చెప్తే అర్థమవుతుంది, వారు అర్థం చేసుకోగలుగుతారు అనేది తెలియజేసేలా వాటిని తయారు చేయాలన్నారు. కలెక్టరేట్లో ఏముంది, తహసిల్దార్, ఆర్డీవో, జెసి కోర్టులు అంటే ఏమిటి అనేదానిపై కూడా వీడియోలు రూపొం దించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే, క్షేత్రస్థాయి, ఇతర అధికారులకు ఉపయోగపడే విధంగా వీడియోలు ఉండా లన్నారు. దీని ద్వారా అర్జీదారులకు ప్రభుత్వ సేవల గురించి అర్థ మయ్యే విధంగా తెలియజేసేందుకు అవకాశం ఉంటు ందని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారం తక్కువగా ఉందని, ఇందుకు కారణం తెలుసుకోవాలని, సచివాలయ మానిటర్ సిస్టం మరింత బలోపతం చేయాలని ఆదేశించారు.పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కా రంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్, మల్లికార్జున, ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం

**- రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో బాధితులను పరామర్శించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూలై 14:** ఆదివారం రాత్రి లారీ బోల్తా పడి.. ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరం అని ఇన్చార్జి మంత్రి జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన క్షతగాత్రులను రాజంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూరోజూవారీ కూలీ పనుల చేసుకునే వారు, విధి లేని పరిస్థితిల్లో ఆ లారీపై ప్రయాణించడం దురదృష్టకరం అనిఈ ప్రమాదంలో 5 గురు మహిళలు, 4 గురు మగవారు చనిపోవడం బాధాకరమన్నారు. మరో 5 మందికి గాయాలయ్యాయి. ఇక్కడ స్థానికంగా 4 గురు అడ్మిట్ కాగా, 4 గురిని కడప రిమ్స్ కు రిఫర్ చేయడం, ఒకరిని కర్నూలు ప్రభుత్వాస్పత్రికి పేర్కొన్నారు. చనిపోయిన వాళ్లంతా దాదాపుగా ఒకే కుటుంబానికి చెందిన దగ్గర బంధువులునే విషయం.. మనస్సును మరింత కలసివేచింది అని బాదించారు. గాయపడ్డ వారి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని సూపరిండెంట్ కు మంత్రి ఆదేశం ఇచ్చారు. ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రితో మాట్లడటం.. ఆయన సూచనల మేరకు బాధితులను పరామర్శించడం జరిగింది అన్నారు భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకోకూడదనే కోరుకుంటున్నాం అనిఈ కుటుంబాలను ఏ విధంగా ఆదుకోవాలనే విషయం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి, నిర్ణయం తీసుకుంటాం అని తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై ఇప్పటికే నివేదికలు అధికారుల నుంచి తీసుకోవడం, ప్రభు త్వానికి పంపడం జరిగింది అన్నారు. బాధిత కుటుం బాలను వీలైనంత మేరకు ప్రభుత్వం ఆదుకుంటుంది అని ముఖ్యమంత్రి, ప్రభుత్వం తరపున ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. అని తెలిపారు. అక్కడ వర్షం పడటం.. అదే సమయంలో ముందున్న వాహానాన్ని లారీ ఓవర్ టేక్ చేసే క్రమంలో, పక్కకు జారీ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం ప్రమాద స్థలంలో సూచికలు, సైన్ బోర్డులు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటే, ఆర్ - బీశాఖ తరపున ఆయా చర్యలు ఖచ్చితంగా చేపడతాం భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఇటు వంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపడ తామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.







# పేద ప్రజల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

**- వైసిపి రౌడీయిజం గుండాయిజమే లక్ష్యం - గత ఐదు ఏళ్ల వైసిపి పాలనలో బ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థని దారిలో పెడుతున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ - రాయచోటి నియోజకవర్గ ప్రజల కోసం ప్రజా సమస్యలే పరిష్కారమే మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి లక్ష్యం - గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కుప్పం పరిశీలకులు**

**అన్నమయ్యబ్యూరో- సూర్యవాస్తవం, జూలై 14:** గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట రామాపురం నందు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాజుల ఖాదర్బాషా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు పరిపాలన దేశంలో ఉన్న ఇతర ముఖ్యమంత్రులకంటే కూడా మంచి పరిపాలన అని చంద్రబాబు పరిపాలనలో అందరూ సంతోషంగా ఉంటారని రాష్ట్ర ప్రజలందరూ ఢంకా మోగిస్తూ చెబుతూ జేజేలు పలుకు తున్నారని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు పథకాల అమలుపై ప్రజాభిప్రాయం తెలుసుకునే ఏకైక ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు మంత్రి నారా లోకేష్ విద్యను గత ప్రభుత్వంలో పూర్తిగా బ్రష్టు పట్టిస్తే నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో విప్లవం తీసుకొచ్చారని పిల్లలంతా చదువుకోవాలి భవిష్యత్తుకు మార్గదర్శకులు విద్యతోనే అన్న నినాదం నారా లోకేష్ బాబుదే అని చెప్పారు ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. నిరుద్యోగ సమస్యను నిర్మిలించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనిచంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగా దిగ్గజ పారిశ్రామిక సంస్థలు వేల కోట్ల పెట్టుబడులతో మన రాష్ట్రానికి వస్తున్నాయి అని తెలిపారు.





ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మహిళలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారి కృషితో రోడ్డు వేశారని తెలిపారు. సమస్యలను తీసుకుని వెళితే సమస్యలను కూడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరిష్కరిస్తున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ మల్లికార్జున బలరాం రాము తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా మణికంఠ హైదర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై చర్యలు ఎక్కడి వరకు వచ్చాయి

**- అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, ఇప్పటికే జరుగుతున్న పరిస్థితి ఏంటి**
**- మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**- క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష**
**- డంపింగ్ యార్డులో పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశం**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 14:** అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాల ఆక్రమణపై వెంటనే నోటీసులు ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదే శించారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అడి షనల్ కమీషనర్ పావని, ఎస్ఈ చంద్రశేఖర్, పబ్లిక్ హెల్త్ ఆదినారాయణ, ఈఈ షాకీర్, డిఈ నరసింహులు, టౌన్ ప్లానింగ్ అధికారిణి శిరీష ఇతర అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో డంపింగ్ యార్డ్, మున్సిపల్ స్థలాల ఆక్రమణ, పరిశుభ్రత, నగరంలో అభివృద్ధికి పనుల వివరాలకు సంబంధించి నివేదికలు, ఇది వరకే అనుమతులు పొందిన పనులు ఎంత వరకు వచ్చాయన్న వాటి గురించి చర్చించారు. ముఖ్యంగా మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై ఇది వరకే వచ్చిన ఫిర్యాదుల మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆరా తీశారు. గత ఐదేళ్లలో మున్సిపల్ స్థలాల కబ్జా జరిగినట్టు ఫిర్యాదులు వచ్చాయని ఇటువంటి వాటిపై సర్వేలు నిర్వహించాలన్నారు. ఎక్కడైతే స్థలాలు ఆక్రమణకు గురయ్యాయో వాటిని గుర్తించాలన్నారు. సంబంధిత స్థలాల్లో ఉన్న వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో చెత్తను క్లియర్ చేసే పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. అక్టోబర్2 నాటికి చెత్త లేకుండా చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ తరలింపు అంశంపై కూడా కమిషనర్తో చర్చించారు. అలాగే నగరంలో ఇప్పటికే జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు ఎంత వచ్చాయన్నది తెలుసుకున్నారు. కొత్తగా చేపట్టాల్సిన వాటిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తాము కాలనీల్లో తిరుగుతున్నప్పుడు అక్కడక్కడ అపరిశుభ్రత కనిపిస్తోందని.. శానిటేషన్ సిబ్బంది పని తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సిబ్బంది పనితీరులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# అక్షర ఆంధ్ర కార్యకమాన్ని విజయవంతం చేయండి

**- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపు**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, జూలై 14:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అక్షరఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ భవన్ లో అక్షర ఆంధ్ర కార్యక్రమంపై జిల్లా స్థాయి అధికారులకు కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నిరక్షరాస్యులైన మహిళలు, పురుషులకు అక్షర ఆంధ్రలో భాగంగా చదువు నేర్పించే కార్యక్రమం (చదవడం, రాయడం, చిన్న చిన్న లెక్కలు చేయడం) డిజిటల్ లిటరసీ, ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. డీఆర్డీఏ, ఎన్ఆర్ఈజీఎస్, మెప్మా వారి సహకారంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా నిరక్షరాస్యులను, సేవాభావంతో భోదన చేసే ఉపాధ్యాయులను గుర్తించి, మ్యాచింగ్, బ్యాచింగ్ చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వయోజన విద్య ఉపసంచాలకుడు సంపంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అక్షరఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 1,25,578 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. లక్ష్య సాధనకు జిల్లాలోని అయిన డీఈఓ, డీపీఓ, జెడ్పీ సీఈఓ, డీఆర్డీఏ, మెప్మా, డ్వామా, ఐసీడీఎస్ పీడీలు, డిపీఆర్ఓ మొదలగు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. మండల, గ్రామ, క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా సహకరించాలని సూచించారు. వయోజన విద్యాశాఖ తరపున నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరికి రెండు వాచకాలు, వర్క్ షీట్స్, దృశ్య శ్రవణ వీడియోలు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. వలంటీర్లను ఎంపిక చేసి, ఒక్కో వలంటీర్ కు పది మంది నిరక్షరాస్యులను జత చేసి జూలై 26లోగా సమగ్రంగా నివేదికలు అందజేయాలని వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. జిల్లా సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డీఆర్ ఓ మలోలా, వయోజన విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ**
**- నగరంలో జరిగిన మాజీ సైనికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న దగ్గుపాటి**
**- మాజీ సైనిక సంక్షేమ సంఘానికి లక్ష రూపాయలు విరాళాలు అందించిన టిడిపి నేత గడ్డం సుబ్రహ్మణ్యం**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 14:** మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం నివాసంలో మాజీ సైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మాజీ సైనికల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేకన్నా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మాజీ సైనికులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఇళ్ల స్థలాలు, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలోని నిర్ణయం తీసుకుందని.. కానీ అది ఇప్పటికీ అమలు కాలేదన్నారు. భూ సమస్యలు, వ్యక్తిగత, గన్ లైసెన్స్ సమస్యలు, నూతనంగా రిటైర్డ్ అయిన సైనికుల కోసం భూ కేటాయింపుల సమస్యల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు గురించి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి అమలయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ స్థాయిలో జరగాల్సిన వాటి గురించి కచ్చితంగా అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం అనంతపురం జిల్లా మాజీ సంక్షేమ సంఘానికి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వీకే రంగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర రావు, కోశాధికారి తిమ్మారెడ్డి, మహమ్మద్ ఈర్షద్, శివ శంకర్, బాల నాగప్ప తో పాటు అనేక మంది మాజీ సైనికులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలి

**-తహాశీల్దార్ సరస్వతి**




**చెన్నూరు- సూర్య వాస్తవం,జులై 14:**

తప్పులు లేని ఓటర్ జాబితాన్నే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాల్సిన అవసరం ఉందని తాసిల్దార్ సరస్వతి అన్నారు. సోమవారం మండల పరిషత్ సభ భవనం నందు నిర్వహించిన బిఎల్ఓ ల మూడు రోజుల శిక్షణ తరగతులలో ఆమె పాల్గొని మాట్లాడడం జరిగింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బి ఎల్ ఓ లకు ఓటర్ జాబితా మార్గదర్శులపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి బిఎల్ఓ పారదర్శకంగా ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. అనంతరం ఎల్ ఎన్ టి ట్రైనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ , ఓటర్ నమోదుకు కావలసిన పత్రాలు అలాగే ఓటర్ జాబితా నుండి తొలగించేందుకు ఎలాంటి పత్రాలు అవసరమో తదితర విషయాలపై ఆయన బి ఎల్ వో లకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఫారం 6. పారం 6ఏ పారం7. పారం 8.లను ఎలా పూరించాలి అనేటువంటి విషయాలపై ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అహల్య, డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ, పలువురు డి ఎల్ వోలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ఎన్నికల డేటా ఆపరేటర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల సామాజిక స్పృహ అందరికీ ఆదర్శం

**- అనంతపురం సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత ప్రశంసలు**
**- పాకెట్ మనీ కోసం ఇచ్చిన డబ్బులతో అనంత మిల్క్ బ్యాంక్‌కు పరికరాలు అందజేసిన విద్యార్థులు**
**- అనంత మిల్క్ బ్యాంక్ సేవలు తమను ఆకట్టుకున్నాయని చెప్పిన విద్యార్థులు**



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం, జూలై 14:** అమ్మానాన్న ఇచ్చిన పాకెట్ మనీని ఆ పిల్లలు ఇద్దరూ వృథా చేయలేదు. సమాజానికి ఎంతోకొంత తమ వంతుగా తోడ్పాటు అందించాలని భావించారు. ఆలోచన వచ్చిందే ఆలస్యం..అనంత మిల్క్ బ్యాంక్ కు అవసరమైన పరికరాలు అందజేసేందుకు ముందు కొచ్చారు. అనంతపురానికి చెందిన ఎస్. జడ్సన్ జాన్ మోసెస్ ఇంటర్ చదుతుండగా, ఎస్.జడ్సన్ ప్రమోద్ కుమార్ తొమ్మిదో తరగతి చదువుతున్నారు. ఇద్దరూ అన్నదమ్ములే. ఇంట్లో అమ్మానాన్న ఇచ్చే పాకెట్ మనీని భద్రంగా దాచుకున్న వారిద్దరూ ఆ డబ్బును ఏం చేయాలా అని ఆలోచించారు.అనంతపు రంలోని ప్రభుత్వ సర్వజ నాస్పత్రిలో ఇటీవల కొత్తగా ప్రారం భించిన మదర్స్ మిల్క్ బ్యాంక్‌కు తమ వంతుగా ఎంతో కొంత ఉపయోగ పడా లని సంకల్పించి ఆర్. ఎం.ఓ డాక్టర్ హేమలతను కలిసారు. తనకొచ్చిన ఆలోచనను ఆమెతో పంచుకు న్నారు. అందుకు ఆమె అంగీకరించారు. మదర్స్ మిల్క్ బ్యాంక్‌కు అవసరమైన ఒక స్టీమ్ స్టెర్ లైజర్, రెండు అమీడా బ్రెస్ట్ పంపు సెట్లు, 10 లిప్ వాల్వ్ అందజేశారు. చిన్నారుల సామాజిక స్పృహను ఆర్.ఎం.ఓ హేమలత అభినందించారు. చిన్నప్పటి నుంచే ప్రతి విద్యార్థి ఇలాంటి సేవాభావం పెంపొందించుకోవాలని కోరారు. స్టాఫ్ నర్సులు సునీత, రమ, హైమ, మదర్స్ మిల్క్ బ్యాంక్ కౌన్సిలర్లు సాయి పల్లవి, రాధ, ఎం.ఎన్.ఓ సాయి, కృష్ణ పాల్గొన్నారు.

### మహిళలపై లైంగిక వేధింపుల

# నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, జూలై 14:** జిల్లాలో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013 (పోష్)ను పకడ్బం దీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని చేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు (నివారణ నిషేధం, దిద్దుబాటు) చట్టం- 2013 పై రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పని ప్రదేశాలలో ముఖ్యంగా వార్డు, గ్రామ, మండల, డివిజన్ సబ్, డివిజన్, జిల్లా స్థాయి అన్ని కార్యాలయాల్లోనూ ఈ చట్టంలోని సెక్షన్ - 4 ప్రకారం అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మాన్ని విస్తృతంగా ప్రచారం చేసే దిశగా అవ గాహన చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ వివరాలను ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వారికి సమర్పించాలని, ప్రతి కమిటీ సభ్యుల వివరాలను షి - బాక్స్ పోర్టల్ లో తప్పకుండా నమోదు చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకొని తనకు నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పని ప్రదేశంలో మహిళల భద్రత కోసం మహిళలు ఎలాంటి దోపిడీకి గురి కాకుండా గౌరవంతో పనిచేయాలన్న సంకల్పంతో ప్రత్యేకంగా ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించి అమలు చేయడం జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2013 డిసెంబర్ 9న ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలి పారు. మహిళల హక్కులను పర్యవేక్షించడం మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని అంది ంచాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ నిర్దేశించిన మార్గ దర్శకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే లైంగిక వేధింపులపై మహిళలు ఆన్లైన్లో ఫిర్యాదు చేసుకునే అవకాశం షి - బాక్స్ పోర్టల్ లో ఉందని లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఎవరైనా నేరుగా షి - బాక్స్ లో తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని దీనికై మహిళ భద్రతకై ఏర్పాటు చేయబడిన హెల్ప్లైన్ 181 కు ఫోన్ కాల్ చేసి మహిళల సమస్యలను తెలుపవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, డీఆర్ఓ మలోలా, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లలో దొంగ తనాలు చేసే దొంగ అరెస్ట్

**- 52 సవర్ల బంగారు నగలు స్వాధీనం**
**- నాయుడుపేట సిఐ బాబీ, ఎస్ ఐ ఆదిలక్ష్మి, కానిస్టేబుళ్లకు రివార్డులు**





**నాయుడుపేట -సూర్య వాస్తవం ,జులై 14:** తిరుపతి జిల్లాలో నాయుడుపేట, తడ, వరదయ్యపాలెం, సత్యవేడు, శ్రీసిటీ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడి బంగారం దొంగతనం చేసిన ముద్దాయిని నాయుడుపేట పట్టణ సీఐ బాబి ఆధ్వర్యం లో పోలీసులు అరెస్ట్ చేసారు.ఈ సందర్భంగా సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం లో ఎస్ పి హర్షవర్ధన రాజు వివరాలు వెల్లడించారు.నాయుడుపేట పట్టణంలోని మూకాంబికాదేవి ఆలయం వీధిలో ఓ ఇంటిలో దొంగతనం జరిగిన కేసుపై నాయుడుపేట అర్బన్ పోలీసులు విచారణ చేపట్టి దొంగతనానికి పాల్పడి ముద్దాయి పార్వతీపురం జిల్లాకు చెందిన చందక మణికంఠగా అరెస్టు చేశారని తెలిపారు. చేయబడిన ముద్దాయి చందక మణికంఠ నుంచి దాదాపు 37,44,000 రూపాయల విలువ కలిగిన 52 సవర్ల(416గ్రాములు) బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.అనంతరం నాయుడుపేట డి.ఎస్.పి చెంచుబాబు పర్యవేక్షణలో కేసును చేదించడంలో కీలకంగా వ్యవహరించిన నాయుడుపేట పట్టణ సిఐ బాబి,ఎస్ఐ ఆదిలక్ష్మి,హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజు,కానిస్టేబుళ్ళు దయాకర్, భానుతేజ, హోంగార్డ్ వెంకటేశ్వర్లు,డ్రైవర్ సుబ్రమణ్యంలను ఎస్పీ హర్ష వర్ధన్ రాజు అభినందించి రివార్డులను అందించారు.

## జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పల హారికపై దాడిని ఖండించిన జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి



**పామిడి -సూర్య వాస్తవం, జులై 14 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ మహిళ నాయకురాలు ఉప్పల హారిక పై టిడిపి నాయకులు దాడి చేయడం హేమమైన చర్య అని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందని చెప్పడానికి ఇది నిదర్శనం అని, టిడిపి జనసేన నాయకులు కర్రలు, రాళ్లతో కార్ పై పగలగొట్టారని తన దారిలో తాను వెలుతుంటే బీసీ మహిళ అని చూడకుండా నోటితో చెప్పలేని పదజాలంతో దూషించారన్నారు. టిడిపి పార్టీ బీసీలది అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు ఒక జిల్లా ప్రథమ పౌరురాలు అయినా బీసీ మహిళ మీద దాడి చేయడం కనపడడం లేదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను డైవర్ట్ చేయడానికి ఇలాంటి రాజకీయం చేస్తున్నారని, రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం పేరుతో వైయస్సార్ పార్టీ నాయకులను మహిళలపై రోజురోజుకు దాడులు ఎక్కువయ్యాయని విమర్శించారు.

## 17న ఎక్సైజ్ వాహనాలకు వేలం



**మదనపల్లె-సూర్య వాస్తవం, జూలై 14:** మదనపల్లె ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సీజ్ చేసిన వాహనాలకు 17న వేలంవేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ భీమలింగ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సుమారు 200 వాహనాలణు సీజ్ చేశామన్నారు. ఇందులో తొలి విడతగా 60వాహనాలను వేలం వేయుటకు కడప ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అనుమతి ఇచ్చారని తెలిపారు. ఈనెల17 ఉదయం10 గంటలకు మదనపల్లె ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో వేలం వేయడం జరుగు తుందన్నారు.1000 దరావత్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

## బాలుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన దాత



**మదనపల్లె-సూర్య వాస్తవం, జూలై 14:** మదనపల్లె మండలంలోని చిప్పిలి గ్రామం, బంగారు పేటలో నిరుపేద బాలుడు గణేష్(12) అనారోగ్యంతో రాత్రి మృతి చెందాడు. మృతుడికి తల్లి, తండ్రి లేరు. బంధువులు వద్ద అంత్యక్రియలకు ఆర్థిక స్తోమత లేక పోవడంతో, మృతదేహాన్ని ఇంటి వద్దె ఉంచేశారు. విలపించడం చూసిన స్థానిక రామిరెడ్డిగారిపల్లె జెసిబి వేణు స్పందించాడు. జాలి కలిగి బాలుడి అంత్యక్రియల నిర్వహణ కోసం, తన వంతు సాయంగా రూ.10,000 లును ఆర్థిక సాయంగా, అందజేసి అంత్యక్రియలకు సహకరించ డంతో హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో కర్ణాటక మహిళకు తీవ్ర గాయాలు



**మదనపల్లె-సూర్య వాస్తవం, జూలై 14:** బైకు అదుపు తప్పి పడి మహిళ తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం పుంగనూరు మండలంలో జరిగింది. మదనపల్లె జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసుల కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం, రాయలపాడు కు చెందిన రౌనక్ జాన్ (56) కు ఆరోగ్యం బాగా లేక పోవడంతో కొడుకు భాష బైక్ లో పలమనేరు టేకుల ఫారం ఆసుపత్రికి బయలుదేరింది. స్కూటర్ మార్గమధ్యంలోని పుంగనూరు బైపాస్ రోడ్ కు వెళ్ళగానే కుక్క అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి పడి తీవ్రంగా గాయపడింది. బాదితురాలిని చికిత్స కోసం వెంటనే 108 లో మదనపల్లి జిల్లా ఆస్పత్రి కి తరలించగా అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. అయినప్పటికీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో డాక్టర్ల సలహాతో వారు వెంటనే కోరారు మెడికల్ కళాశాలకు తరలించారు. ఘటనపై కేసు దర్యాప్తులో ఉందని పునూరు పోలీసులు తెలిపారు.

## రాత్రివేళ పటిష్ట పోలీసు భద్రతా ....

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 14:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రాత్రి వేళ పోలీసులు జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ గస్తీ విధులు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళ సబ్ డివిజన్ల పరిధిల్లోని భద్రత కోసం నైట్ రౌండ్స్ అధికారులు నిరంతరం బీట్ పాయింట్లను తనిఖీ చేస్తూ దేవాలయాలు/ప్రార్థన మందిరాలు, ఏటీఎం కేంద్రాలు, బ్యాంకులు మరియు ఇతర ముఖ్య వ్యాపార సముదాయాల వద్ద సిబ్బందిని అప్రమత్తంగా విధుల్లో నిమగ్నం చేస్తున్నారు. నేరాల నియంత్రణ మరియు అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భద్రతా చర్యలు చేపడుతున్నారు. ఆయా పోలీసులతో పాటు సిసిఎస్ పోలీస్ బృందాలు చెక్ చేశాయి.అదేవిధంగా... అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీలు చేపట్టడం... ఓపెన్ డ్రింకింగ్ ల కట్టడిపై దృష్టి సారించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వాహన రికార్డుల పరిశీలన, ప్రయాణీకుల వివరాల సేకరణ మరియు అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు తీసుకునే కార్యక్రమాల ద్వారా దొంగతనాలు, అక్రమ రవాణా, మరియు ఇతర నేరాలను నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ చర్యల ద్వారా ప్రజల భద్రతను మరింతగా బలోపేతం చేయడం జరుగుతోంది.



## కిరణ్ అబ్బవరం

# 'కె- ర్యాంప్'.. గ్లింప్స్ చూశారా?

**- టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్ గా క మూవీతో సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే.**




టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం రీసెంట్‌గా క మూవీతో సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత దిల్ రుబాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రస్తుతం పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు. అందు లో కె- ర్యాంప్ కూడా ఒకటి. ఇప్పుడు ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగ తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో యుక్తి తరేజా హీరో యిన్‌గా నటిస్తున్నారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులా యిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ, శివ బొమ్మక్ నిర్మి స్తున్నారు. చేతన్ భరద్వాజ్ సంగీతాన్ని అంది స్తున్నారు. ఇప్పటికే కిరణ్, చేతన్ కాంబోలో రెండు సినిమాలు వచ్చాయి. విల క్షణ నటనకు పెట్టని కోట! గతంలో ఎస్ఆర్ కళ్యాణ మం డపం, వినరో భాగ్యము విష్ణు కథ సినిమాలు రాగా.. ఇప్పుడు కె- ర్యాంప్ రానుంది. ఇప్పటికే మేకర్స్ ఆ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ లో జోష్ నింపింది. ఇప్పుడు అదే జోష్ తో మేకర్స్ తాజాగా గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. రేపు (జూలై 15) కిరణ్ అబ్బవరం బర్త్ డే స్పెషల్ గా.. గ్లింప్స్ ను విడుదల చేశారు. పూర్తి మాస్ కామెడీ ఎంటర్టైనర్ గా సినిమాను రూపొందిస్తున్నట్లు గ్లింప్స్ ద్వారా క్లారిటీ ఇచ్చారు. మొత్తం ఎంటర్టైనింగ్ ఎలిమెంట్స్ తో కట్ చేసి మెప్పించారు. సినిమాలో పక్కా ఊర నాటు రోల్ లో కిరణ్ అబ్బవరం నటిస్తున్నట్లు రివీల్ చేశారు. ఈసారి ఒక్కొక్కరికి బుర్ర పాడు అంటూ కిరణ్ చెప్పిన బ్యాక్ గ్రౌండ్ డైలాగ్ తో గ్లింప్స్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత కారు నుంచి కిరణ్ దిగగా.. రిచెస్ట్ చిల్లర గయ్ అంటూ మేకర్స్ పరిచయం చేశారు. అనంతరం కొన్ని ఫన్నీ సీన్స్ ను చూపించిన మేకర్స్.. బార్ లో క్రేజీగా బాటిల్ తో మందు పోసుకుని తాగుతూ హీరో కనిపించారు. ఏఎంబీ సినిమాస్ లో మలయాళం ప్రేమ కథలు చూసి హిట్ చేస్తాం.. కానీ తెలుగు ప్రేమ కథతో ప్రాబ్లం అంటూ కిరణ్ చెప్పిన డైలాగ్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. అదే డైలాగ్ తో గ్లింప్స్ ముగిసింది. ఆ తర్వాత అక్టోబర్ 18న సినిమా అవ్వనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం గ్లింప్స్.. సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ఆకట్టుకుంటోంది. కిరణ్ అబ్బవరం నయా లుక్స్‌లో కనిపించి మెప్పించారు. ఫుల్ ఫన్ అందించనున్నట్లు క్లియర్‌గా తెలుస్తోంది. పక్కా చిల్లర గయ్‌గా సినిమాలో కనిపించనున్నట్లు అర్థమవుతుంది. ఆయన డైలాగ్స్ అలాగే ఉన్నాయి. చేతన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఓవరాల్ గా గ్లింప్స్ సినిమాపై బజ్ క్రియేట్ చేస్తోంది. మరి మీరు చూశారా?



# బన్నీ-అట్లీ ప్రాజెక్ట్ లో బాలీవుడ్ స్టార్!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో పాన్ ఇండియాలో భారీ కాన్వాప్ పై ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ జరుగుతోంది. ఇందులో బన్నీ నాలుగు విభిన్న పాత్రలు పోషిస్తున్నాడు. సినిమాకు ఇదే పెద్ద హైలైట్ అనుకుంటే? ఇంతకు మించిన సంచలన అంశాలు సినిమాలో కనిపిస్తున్నాయి. ఇప్పటికే హీరోయిన్లగా ముగ్గురు -నలుగురు నాయికల్ని తీసుకున్నారు. దీపికా పదుకోణే, మృణాళ్ ఠాకూర్, జాన్వీ కపూర్ లాక్ అయ్యారు. %ూశ్రీంశీ =ఝు౦% - తెలుగమ్మాయిలను వెంటాడుతోన్న కొత్త సెంటిమెంట్ మరో పాత్రకు రష్మిక మందన్నా పేరు కూడా వినిపిస్తుంది. తాజాగా బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ కూడా ప్రాజెక్ట్ లో భాగమవుతున్నట్లు వినిపిస్తుంది. ఇందులో అజయ్ ఓ సైకో పాత్ర పోషిస్తున్నాడట. ఈ పాత్ర చాలా క్రూరంగా ఉంటుదట. మనుషుల్ని చంపి తినేసంత ఘోరంగా ఈ రోల్ సినిమాలో హైలైట్ అవుతుందని బాలీవుడ్ మీడియాలో ఓ కథనం పేర్కొంది. ఈ పాత్రకు అజయ్ ని ఎంపిక చేయడం వెనుక అతడిలో యారోగెన్సీ కారణమంటున్నారు. అజయ్ లుక్ ఎప్పుడూ సీరియస్ గా ఉంటుంది. నవ్వడం చాలా తక్కువ. దీంతో ఆ సైకో పాత్రకు అజయ్ దేవగణ్ వందశాతం సూటవ్వడంతో అట్లీ అతడి తో చర్చించి ఒప్పించినట్లు వార్తలొస్తున్నాయి. మరి ఇందులో నిజమెంతో తేలాలి. ఇప్పటికే అజయ్ దేవగణ్ 'ఆర్ ఆర్ ఆర్' చిత్రంతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో రామ్ చరణ్ తండ్రి పాత్రలో కనిపిస్తాడు అజయ్. ఆ పాత్రలో అజయ్ పెర్ఫార్మెన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆ సినిమాతో అజయ్ దేవగణ్ తెలుగు ఆడియన్స్ కు దగ్గరయ్యారు. ఆ తర్వాత మళ్లీ తెలుగు సినిమా చేయలేదు. ఈ నేపథ్యంలో బన్నీ ప్రాజెక్ట్ లో భాగమవ్వడం ఇంట్రెస్టింగ్. ప్రస్తుతం అజయ్ దేవగణ్ బాలీవుడ్ సినిమాలతోనూ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే 'దృశ్యం 3' చిత్రాన్ని కూడా ప్రకటించారు. త్వరలో 'సన్నాఫ్ సర్దార్ 2', 'దేదే ప్యార్ దే 2' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 'రేంజర్', 'ధమాల్ - 4' చిత్రాలు కూడా ఆన్ సెట్స్ లో ఉన్నాయి.



# జడేజా పోరాడినా టీమిండియాకు తప్పని నిరాశ

**- లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓటమి**
**- 2-1 ఆధిక్యతలో ఇంగ్లండ్**



**లండన్:** లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 193పరుగుల ఛేదనలో భాగంగా 82 పరుగులకే 7వికెట్లు కోల్పోయి ఓటమి కోరల్లో నిలిచిన టీమిండియాకు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆపద్భాంధవుడిగా నిలిచాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సాయంతో ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ క్రమంలో ఆచి తూచి ఆడుతూ.. కొద్ది కొద్దిగా లక్ష్యాన్ని కుదిస్తూ.. ఒక్కో పరుగు జతచేస్తూ వచ్చాడు. కానీ అభిమానుల మదిలో ఎక్కడో నిరాశ.. జడేజా లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సాయంతో 8వ వికెట్‌కు 30 పరుగులు, 9వ వికెట్‌కు 35పరుగులు, చివరి వికెట్‌కు 33పరుగులు జతచేసిన తీరు అమోఘం. టీమిండియా విజయానికి 23 పరుగుల దగ్గర్లో ఉండగా ఇంగ్లండ్ స్పిన్నర్ బషీర్ వేసిన బంతి సిరాజ్ ఆడగా.. ఆ బంతి మైదానంలో దొర్లుతూ వెళ్లి బెల్‌ను గిరాటేయడంతో భారత అభిమానుల్లో నిరాశ.. ఇంగ్లండ్ ఆటగాళ్లలో సంబరాలు మిన్నంట్టాయి. ఛేదనలో భాగంగా రవీంద్ర జడేజా (61నాటౌట్), కేఎల్ రాహుల్ (39) మినహా ఎవరూ రాణించలేదు. జడేజా బుమ్రా, సిరాజ్‌తో కలిసి టీమిండియాను గెలిపించేందుకు కష్టపడ్డా అతని శ్రమ అంతా వృథా అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్-ఇంగ్లండ్ జట్లు 387పరుగులకు ఆలౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 192 పరుగులకు కుప్పకూలింది. దీంతో టీమిండియాకు 193 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ నిర్దేశించగా భారత జట్టు కేవలం 170 పరుగులకే ఆల్ అవుట్ అయ్యింది. ఈ గెలుపుతో ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో 2-1 తేడాతో ఆధిక్యంలో నిలువగా.. నాలుగో టెస్ట్ ఈ నెల 23 నుంచి మాంచెస్టర్‌లో ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరుగనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బెన్ స్టోక్స్‌కు దక్కింది.

**స్కోర్‌బోర్డు:**

- ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 387పరుగులు
- ఇండియా తొలి ఇన్నింగ్స్ : 387పరుగులు
- ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ : 192పరుగులు

ఇండియా రెండో ఇన్నింగ్స్ : జైస్వాల్ (సి)స్మిత్ (బి)ఆర్చర్ 0, కెఎల్ రాహుల్ (ఎల్‌బి)స్టోక్స్ 39, కరణ్ సాయర్ (ఎల్‌బి) కర్సే 14, గిల్ (ఎల్‌బి)కరే 6, ఆకాశ్ దీప్ (బి)స్టోక్స్ 1, పంత్ (బి)ఆర్చర్ 9, జడేజా (నాటౌట్) 61, సుందర్ (సి అండ్ బి)ఆర్చర్ 0, నితీశ్ రెడ్డి (సి)స్మిత్ (బి)వోక్స్ 13, బుమ్రా (సి)కుక్ (బి)స్టోక్స్ 5, సిరాజ్ (బి)బషీర్ 4, అదనం 18. (74.5ఓవర్లలో ఆలౌట్) 170పరుగులు.

**వికెట్ల పతనం:** 1/5, 2/41, 3/53, 4/58, 5/71, 6/81, 7/82, 8/112, 9/147, 10/170

బౌలింగ్స్ : వోక్స్ 12-5-21-1, ఆర్చర్ 16-1-55-3, స్టోక్స్ 24-4-48-3, కర్సే 16-2-30-2, రూట్ 1-0-1-0, బషీర్ 5.5-1-6-1.

## విడాకులు తీసుకున్న

# సైనా నెహ్వాల్, కశ్యప్


భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్, ఆమె భర్త మాజీ షట్లర్ పారుపల్లి కశ్యప్ పరస్పరం విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని సైనా ఆదివారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. "జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు దారుల్లోకి తీసుకెళుతుంది. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయిం చుకున్నాము. ఈ సమయంలో మా గోప్యతను అర్థం చేసుకుని గౌరవించినందుకు ధన్య వాదాలు" అంటూ పేర్కొంది. సైనా, కశ్యప్ లు డిసెంబర్ 2018లో వివాహం చేసుకున్నారు. వారు తమ తొలినాళ్ల నుండి హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో కలిసి శిక్షణ పొందారు. సైనా తన ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్‌తో ప్రపంచ ఐకాన్‌గా మారగా, కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నాడు.



## వింబుల్డన్

# విజేత జన్నిక్ సిన్నర్

**- ఫైనల్లో ఓడిన అల్కరాస్**



**లండన్:** ఇటలీ కుర్రాడు, ప్రపంచ నెం.1 జన్నిక్ సిన్నర్ వింబుల్డన్ ఫైనల్‌లో అదరగొట్టాడు. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్‌లో గత రెండు సీజన్లలో టైటిల్ నెగ్గిన రెండో సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్క రాస్‌ను (4-6, 6-4, 6-4, 6-4) వరుస సెట్లలో మట్టికరిపించి టైటిల్‌ను ఎగరేసుకుపోయాడు. నువ్వానేనా అన్నట్లు సాగిన ఫైనల్‌లో తొలి సెట్‌ను కోల్పోయిన సిన్నర్ ఆ తర్వాత అద్భుతంగా పుంజు కున్నాడు. ఒత్తిడిని చిత్తుచేస్తూ వరుస సెట్లలో విజయం సాధి ంచాడు. సినర్‌కు ఇదే తొలి వింబుల్డన్ టైటిల్ కావడం విశేషం. కేరీర్‌లో నాలుగో గ్రాండ్ స్లామ్ టైటిల్. ఆదివార విజయంతో గత నెలలో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌లో అల్కరాస్ చేతిలో జరిగిన పరాభవానికి సిన్నర్ బదులు తీర్చుకున్నట్లయింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )